నేటి కందం- నేటికి అందం

తీరుగ తీర్పుల నొసగగ
నేరుగ తెలుపంగ న్యాయ నిర్ణయతతులన్
ప్రారంభము చేయబడియె
భారత సుప్రీముకోర్టు ప్రజలు హసింపన్

(28-1-1950 భారత సుప్రీంకోర్టు స్థాపన)

-రాధశ్రీ
సెల్:9494481210

నేటి నిజం

తెలుగు దినపత్రిక

చురక

ప్రజలే మా ప్రభువులు
ప్రభుత్వాల దరువులు
ఆచరణలో విఫలమైతే
అభాసుల చెరువులు
కేంద్రమైనా రాష్ట్రమైనా
కార్యదీక్ష స్లోగన్లు
సమాజంలో ఎందుకింకా
సమస్యల వ్యాగన్లు

-వేల్పుల నారాయణ
9440433475

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ మంగళవారం 28-1-2025 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :31 సంచిక:134 పేజీలు:6 వెల: రూ.1/-

గుంతలోకి దూసుకెళ్లి బోల్తాపడిన ఆర్మీ వాహనం..

నలుగురు జవాన్లకు గాయాలు



శ్రీనగర్, జనవరి 27: జవాన్లతో వెళ్తున్న ఆర్మీ వాహనం అదుపుతప్పింది. రోడ్డు నుంచి జారి గుంతలోకి దూసుకెళ్లింది. ఆ వాహనం బోల్తాపడింది. ఈ ప్రమాదంలో నలుగురు సైనికులు గాయపడ్డారు. వారిని హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. జమ్ముకశ్మీర్‌లోని పూంచ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. సోమవారం సుంజియాన్ ప్రాంతంలోని గంతర్ మోర్ వద్ద ఆర్మీ వాహనం అదుపుతప్పింది. రోడ్డు పక్కన ఉన్న గుంతలో పడి బోల్తాకొట్టింది. స్థానిక ప్రజల సహాయంతో సహాయక చర్యలు చేపట్టినట్లు ఆర్మీ అధికారులు తెలిపారు. గాయపడిన నలుగురు సైనికులను వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు చెప్పారు.

కాగా, గత రెండు నెలలుగా జమ్ముకశ్మీర్‌లో ఆర్మీ వాహనాలు ప్రమాదానికి గురవుతున్నాయి. గత ఏడాది డిసెంబర్ 24న ఒక ఆర్మీ వాహనం అదుపుతప్పింది. లోతైన లోయలో అది పడింది. ఈ ప్రమాదంలో ఐదుగురు సైనికులు మరణించారు. మరో ఎనిమిది మంది గాయపడ్డారు. ఆర్మీ వాహనాలు ప్రమాదానికి గురైన మరికొన్ని సంఘటనలు కూడా ఇటీవల జరిగాయి. ఈ నేపథ్యంలో ఈ ప్రమాదాలపై ప్రత్యేకంగా దర్యాప్తు చేస్తున్నారు.

ఫిబ్రవరి 9 నుంచి ఆర్టీసీ సమ్మె..! ఎండీ సజ్జనార్‌కు నోటీసులు

హైదరాబాద్, జనవరి 27: తెలంగాణ ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో కార్మిక సంఘాల నేతలు ఆర్టీసీ యాజమాన్యానికి సమ్మె నోటీసులు ఇచ్చారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీనం, రెండు పీఆర్సీల అమలు, సీసీఎస్, పీఎఫ్ డబ్బులు రూ. 2,700 కోట్ల చెల్లింపు తదితర డిమాండ్లను యాజమాన్యం ముందు ఉంచారు. డిమాండ్లు నెరవేర్చకుంటే ఫిబ్రవరి 9వ తేదీ నుంచి సమ్మెకు దిగుతామని నోటీసుల్లో పేర్కొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్నప్పటికీ.. ఆర్టీసీ కార్మికుల సమస్యలపై స్పందించడం లేదన్నారు. ఆర్టీసీ కార్మికులను నిర్లక్ష్యం చేస్తున్నారని సంఘాల నేతలు మండిపడ్డారు. ఇలానే నిర్లక్ష్యం వహిస్తే ప్రభుత్వానికి తమ తడాఖా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు. ఐదేండ్ల తర్వాత సమ్మె చేయడం ఇదే తొలిసారి అని గుర్తు చేశారు. ఆర్టీసీని ప్రయివేటుపరం చేస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఒక వేళ అదే కనుక జరిగితే.. వేలాది మంది ఆర్టీసీ కార్మికులు తమ ఉద్యోగాలను కోల్పోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రేవంత్ రెడ్డి సర్కార్ నిర్లక్ష్యం వహిస్తుందని మండిపడ్డారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామన్న ప్రతిపాదనను మరిచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్ద ఎత్తున కార్మిక సంఘాల నేతలు బస్ భవన్ వద్దకు చేరుకోవడంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీగా మోహరించారు.

రాజ్యాంగం మార్చడమే బీజేపీ అజెండా.. సీఎం రేవంత్ రెడ్డి

ఇండోర్, జనవరి 27: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీపై తీవ్ర విమర్శలు చేశారు. బీజేపీ డాక్టర్ అంబేద్కర్, భారత రాజ్యాంగం, రిజర్వేషన్ వ్యవస్థను అపహాస్యం చేస్తోందని ఆరోపించారు. మధ్యప్రదేశ్‌లోని మౌ పట్టణం, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ జన్మస్థలంలో, కాంగ్రెస్ పార్టీ నేడు నిర్వహించిన జై బాపు-జై భీం-జై రాజ్యాంగం సభలో ఆయన మాట్లాడుతూ? రాజ్యాంగాన్ని మార్చాలనే బీజేపీ దాగిన అజెండా దేశానికి మంచిది కాదని చెప్పారు. యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ డ్రాఫ్ట్ నిబంధనలను రాజ్యాంగంపై దాడిగా అభివర్ణించారు. ఈ నిబంధనలను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

"రాజ్యాంగాన్ని మార్చే ప్రయతాన్లు జరుగుతున్నాయి. వాళ్లు (బీజేపీ) ఎలాంటి శక్తితో ఆ ప్రయత్నాలు చేస్తే, ఆ శక్తితోనే రాజ్యాంగాన్ని రక్షించడానికి ప్రయత్నిస్తాం. అందుకే మేము ఇక్కడ మౌ హోలో సమావేశమయ్యాం" అని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, కీలక నేత రాహుల్ గాంధీ, తదితరులు పాల్గొన్నారు..

జీహెచ్ఎంసీ ప్రజావాణికి వెల్లువలా ఫిర్యాదులు

హైదరాబాద్, జనవరి 27:వజావాణిలో అందిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించడంపై దృష్టి సారించాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి అధికారులను ఆదేశించారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి పలు సమస్యల పరిష్కారం కోరుతూ వచ్చిన ప్రజల నుండి కమిషనర్ ఇలంబర్తి అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో ఆయా విభాగాలకు సంబంధించిన ఫిర్యాదులు అధికంగా అందుతున్నందున వాటి పరిష్కారంపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని సూచించారు. టౌన్ ప్లానింగ్ సంబంధించిన క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. కాగా ప్రజావాణి ఫోన్ ఇన్ ప్రోగ్రాం ద్వారా ఆరు విన్నపాలు రాగా, సత్వర పరిష్కారానికి ఆయా విభాగాలకు పంపించినట్లు కమిషనర్ పేర్కొన్నారు.

జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 73 విన్నపాలు రాగా అందులో టౌన్‌ప్లానింగ్ విభాగానికి 41, ఇంజినీరింగ్ మెయింటనెన్స్ 8, హౌసింగ్ నాలుగు, ట్యాక్స్, ఫైనాన్స్, ల్యాండ్ అక్విజేషన్, వెటర్నరీ, యుబిడి విభాగాలకు మూడు చొప్పున, ఎలక్ట్రికల్ రెండు, శానిటేషన్, హెల్త్, ఎస్టేట్స్ విభాగాలకు ఒకటి చొప్పున ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. జీహెచ్ఎంసీ పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 91 అర్జీలు రాగా, అందులో కూకట్‌పల్లిలో 45, సికింద్రాబాద్‌లో 16, శేరిలింగంపల్లిలో 17, చార్మినార్‌లో ఆరు, ఎల్బీనగర్‌లో 7 అర్జీలు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు.

పటిష్టమైన దేశ నిర్మాణంలో మనం భాగం కావాలి :

-ఎల్ఐసి సౌత్ జోనల్ మేనేజర్ పునీత్ కుమార్

హైదరాబాద్, జనవరి 27:76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా, ఎల్ఐసి సౌత్ సెంట్రల్ జోనల్ కార్యాలయంలో జోనల్ మేనేజర్ పునీత్ కుమార్, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం, ఉద్యోగులు, డెవలప్మెంట్ ఆఫీసర్లు మరియు ఏజెంట్లను ఉద్దేశించి ఆయన మాట్లాడారు

భారతదేశం గణతంత్రంగా మారిన తర్వాత చేసిన ప్రస్థానంపై చర్చించి, జాతీయ ఐక్యత మరియు దేశ వేగవంతమైన అభివృద్ధి ప్రాముఖ్యతను గుర్తు చేశారు జీవిత బీమా సంస్థ లో సాంకేతిక పరిజ్ఞానం పాలసీదారులకు ఉత్తమ సేవలను అందించడంలో కీలక పాత్ర పోషించిందని చెప్పారు. వినియోగదారుల కోసం అత్యల్ప సమయంలో సేవలను అందించే అనేక సౌకర్యాలు అందుబాటులోకి వచ్చినప్పటికీ, మనుషుల మధ్య పరస్పర సంబంధం మరింత విలువైనదిగా మారిందని, దీన్ని మర్చిపోవద్దని స్పష్టం చేశారు.

సమాజంలో మారుతున్న ఆర్థిక-సామాజిక పరిస్థితులలో జాతీయ ప్రయోజనాలకు అనుగుణంగా అందరి భాగస్వామ్యం అవసరమని అన్నారు సంస్థ ఏజెంట్లు మరియు ఉద్యోగులు నిజాయితీ, అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు, ఎందుకంటే అదే దేశాన్ని బలపరిచే మార్గమని అభిప్రాయపడ్డారు.

.ఈ కార్యక్రమంలో సతీష్ బాబు, రాజేష్ భరద్వాజ్, ఉత్తప్ జోసెఫ్, శ్రీమతి సరస్వతి గోపాకుమార్, ఆర్ ఎల్ ఎన్ స్వామి, శ్రీప్రమోద కుమార్ సహా మరియు ఇతర సీనియర్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

బీసీలు రాజ్యాధికారంలోకి రావాలి.. కేపీ పాల్

ఆదిలాబాద్, జనవరి 27: ఓట్లు మనవి, అధికారం మాత్రం రెండు వర్గాలకే పరిమితమైంది.. ఇప్పటికైనా బీసీలు, ఎస్టీలు, ఎస్సీలు, మైనార్టీలు మేలుకొని బీసీలను రాజ్యాధికారం చేసే విధంగా ప్రతిఒక్కరూ ముందుకు సాగాలని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులు కేపీ పాల్ పిలుపునిచ్చారు. సోమవారం నిర్మల్ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ప్రజాశాంతి పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాలన పోవాలి.. పాలన రావాలి.. మాజీ సర్పంచులతో ఏర్పాటు చేసిన సదస్సుకు ఆయన హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో కేవలం ఒక్క శాతం ఉన్న రావులు, ఐదు శాతం ఓట్లు ఉన్న రెడ్లిలు రాజ్యాధికారం కొనసాగిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా బీసీలు, మైనార్టీలు, ఎస్సీలు, ఎస్టీలు ఏకతాటి పైకి వచ్చి బీసీలకు రాజ్యాధికారం వచ్చే విధంగా పోరాడాలని, అందుకు వేదికగా రానున్న సర్పంచ్ ఎన్నికల్లో ప్రజా పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే ఒక్కొక్క గ్రామానికి కోటి రూపాయలు నిధులు కేటాయిస్తానని ఆయన ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థులకు హామీ ఇచ్చారు.

78ఏళ్లుగా కాంగ్రెస్ అధికారంలో ఉండి దేశానికి చేసిందేమీ లేదని, అదే పంథాలో బీజేపీ పార్టీ సైతం నడుస్తుందని దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిది లక్షల కోట్ల అప్పులు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 11లక్షల కోట్ల అప్పులు చేసి ప్రజలను నడిరోడ్డున పడేశారని, ఒక్కొక్కరి తల మీద కోటి రూపాయల అప్పు చేశారని, రెండు పార్టీలపై విమర్శలు గుప్పించారు. కేంద్ర ప్రభుత్వం సైతం లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసి, అప్పుల వడ్డీలకే సరిపోతుందని, దేశం ఎలా ముందుకు పోతుందని ప్రభుత్వాలను ఆయన ప్రశ్నించారు.

ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన బీజేపీ పార్టీ 11ఏళ్లలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారని ప్రధాని నరేంద్ర మోడీని ఆయన ప్రశ్నించారు. గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచ్ నిధులతో పనులు చేస్తే ఇప్పటికీ వాటి బిల్లులను గత ప్రభుత్వం టిఆర్ఎస్. ప్రస్తుత ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీలు ఇవ్వడం లేదని దుయబట్టారు.. ఈ సందర్భంగా పలువురు మాజీ సర్పంచులు తమ గోడును కేపీ పాల్ ముందు వెళ్ళబోసుకున్నారు. లక్షల రూపాయల అప్పులు చేసి రోడ్లు, డ్రైనేజీలు, వైకుంఠధామాలు నిర్మించామని, బిల్లులు ఇవ్వడం లేదని ఆరోపించారు. మాజీ సర్పంచుల ఆందోళన కార్యక్రమాలకు ప్రజాశాంతి పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని వారికి హామీ ఇచ్చారు.

సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు నిజమైన అర్హులైన లబ్ధిదారులకు అందించాలి

- మాస్ లైన్ నేత ఎన్.వి రాకేష్ డిమాండ్.
- ఎమ్మెల్యే కోరం కనకయ్యకు వినతి

ఖమ్మం, జనవరి 27 (నేటినిజం ప్రతినిధి) కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులకు ఎంపిక చేసి అమలు చేయడంలో జరిగినటువంటి అవకతవకలను సరిచేసి సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా రైతు భరోసా సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు మాత్రమే ఇవ్వాలని, వీటి మంజూరులో ఎటువంటి రాజకీయ జోక్యం ఉండరాదని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్.వి రాకేష్ డిమాండ్ చేశారు. కామేపల్లి మండల కేంద్రానికి వచ్చిన ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నిజమైనటువంటి లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందకుండా సమగ్రమైనటువంటి సర్వే చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే వివరాలు వెల్లడించడంలో కానీ, రేషన్ కార్డు లబ్ధిదారుల వివరాలు వెల్లడించడంలో ప్రభుత్వం నిజమైనటువంటి లబ్ధిదారులను విస్మరించిందన్నారు. కేవలం కొద్దిమంది పేర్లను మాత్రమే ప్రకటించి వారికి అందిస్తాము అని చెప్పడం సరైనటువంటిది కాదు అన్నారు. పథకాలను అధికార పార్టీ నాయకులు కార్యకర్తలు తమకు దగ్గరగా ఉన్న బంధు వర్గాలకు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మంజూరు చేసే విధంగా పైరవీలు చేస్తున్నారని నిజమైన లబ్ధిదారులకు పథకాలు అందటం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం చేసినటువంటి తప్పులను ఈ ప్రభుత్వం పునరావృతం కాకుండా చూసుకోవాల్సింది పోయి వారు చేసినటువంటి విధంగానే వీరు కూడా అమలు చేసేటువంటి దుస్థితి నెలకొంది అన్నారు. తక్షణమే నిజమైనటువంటి లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా రైతు భరోసా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల నాయకులు చల్లా రాజు, కిషన్, తదితరులున్నారు.

తెలంగాణ నీటి వాటాలను కాపాడేందుకు కేంద్రం చర్యలు తీసుకోవాలి.. కిషన్ రెడ్డికి హరీశ్‌రావు లేఖ

హైదరాబాద్, జనవరి 27: గోదావరి నదీ జలాల్లో తెలంగాణకు కేటాయించిన నీటి వాటాలను కాపాడేందుకు కేంద్రం తక్షణ చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టుల అనుమతుల సాధనలో విఫలమవ్వడంతో ప్రాజెక్టుల నిర్మాణం ఆలస్యం అవుతోందని తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాల రక్షణ కోసం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గారు తక్షణ చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులు సాధించడంలో జరుగుతున్న జాప్యం, రాష్ట్రానికి జరుగుతున్న నష్టంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి లేఖ రాశారు. తెలంగాణ రాష్ట్ర హక్కులను కాపాడే చర్యలు చేపట్టడంలో కేంద్రం పూర్తి స్థాయి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు ద్వారా 200 టీఎంసీల గోదావరి నీటిని పెన్నా బేసిన్‌కు తరలించడం వల్ల తెలంగాణ సాగునీటి ప్రయోజనాలకు హరించబడతాయని హరీశ్‌రావు అన్నారు. విభజన చట్టం ప్రకారం గోదావరి-కృష్ణా బోర్డుల అనుమతులు తప్పనిసరిగా ఉన్నా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుమతులు లేకుండా ప్రాజెక్టు చేపట్టడం చట్ట ఉల్లంఘించడమే అని స్పష్టం చేశారు.

గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు ప్రాజెక్టుకు నిధుల కోసం ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు రెండు లేఖలు రాయడం పట్ల హరీశ్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు రోజుకు 3 టీఎంసీలు ఎత్తిపోసే ప్రణాళికల అనుమతులు ఇంకా పెండింగ్‌లో ఉండటం శోచనీయమని అన్నారు. సీతమ్మ సాగర్ ప్రాజెక్టుకు ంంఐ అనుమతి రావడానికి కేంద్రం 6 నెలలుగా జాప్యం చేస్తోందని తెలిపారు. సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు ఛత్తీస్‌గఢ్ ఔఅ జారీపై కేంద్రం జోక్యం అవసరమని అభిప్రాయపడ్డారు.

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి పర్యావరణ అనుమతులపై కేంద్రం దృష్టి సారించాల్సిన అవసరం ఉందని లేఖలో హరీశ్‌రావు పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం పంపిన సమగ్ర ప్రాజెక్టు నివేదికలను కేంద్రం పరిగణనలోకి తీసుకోవడం లేదని తెలిపారు. మిషన్ కాకతీయ, చెరువుల పునరుద్ధరణ, చెక్ డ్యామ్‌ల ద్వారా సాగునీటి అవకాశాలు గణనీయంగా మెరుగుపడ్డాయని చెప్పారు. వరద జలాల వినియోగం కోసం కాళేశ్వరం ప్రాజెక్టుకు అదనపు 1 టీఎంసీ నీరు ఎత్తిపోసే ప్రణాళికకు అనుమతులు ఇంకా లభించలేదని అన్నారు.

గోదావరి నదీ జలాల్లో తెలంగాణకు కేటాయించిన నీటి వాటాలను కాపాడేందుకు కేంద్రం తక్షణ చర్యలు తీసుకోవాలని హరీశ్‌రావు కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టుల అనుమతుల సాధనలో విఫలమవ్వడంతో ప్రాజెక్టుల నిర్మాణం ఆలస్యం అవుతోందని తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాల రక్షణ కోసం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గారు తక్షణ చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర హక్కులను కాపాడే చర్యలు చేపట్టడంలో కేంద్రం పూర్తి స్థాయి సహకారం అందించాలని కోరారు.

రైతులందరికి రైతు భరోసా అందిస్తాం : మంత్రి తుమ్మల

హైదరాబాద్ : సాగు చేస్తున్న ప్రతి ఎకరానికి రూ.6,000 చొప్పున అర్హులైన ప్రతి రైతుకు రైతు భరోసా పథకాన్ని వర్తింపచేస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నిన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభమైన రైతు భరోసా పథకం నిధులు.. జిల్లాలో ప్రతి మండలానికి ఒక్కో గ్రామం చొప్పున మొదట విడుదల చేశామన్నారు.

విడుదల చేసిన నిధులు సోమవారం రైతుల అకౌంట్లలో జమ చేయబడ్డాయన్నారు. మొత్తంగా 32 జిల్లాలలోని రైతుల వారి వారి ఖాతాలలో రూ.569 కోట్లు జమ చేశామన్నారు. రాష్ట్రంలోని అర్హులైన ప్రతి ఒక్క రైతుకు రైతు భరోసాని అందజేస్తామని మంత్రి హామీనిచ్చారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నిటిని అమలు చేసే ప్రయత్నం చేస్తామని పేర్కొన్నారు.

ప్రపంచ ప్రఖ్యాత పద్మ విభూషణుడు డా: దువ్వూరి నాగేశ్వర రెడ్డి

(డా: దువ్వూరి నాగేశ్వర రెడ్డి భారత సర్వోన్నత పద్మ పురస్కారాలు మూడు పొందిన శుభ సందర్భంగా శుభాకాంక్షలతో..)

భారత ప్రభుత్వం బహుకరించే ప్రతిష్టాత్మక అత్యుత్తమ పౌర పురస్కారాల్లో భారత రత్న తర్వాత వరుసలో పద్మ విభూషన్, పద్మ భూషన్, పద్మ శ్రీ అనే మూడు పద్మ అవార్డులు ఉన్నాయని మనకు తెలుసు. ఒక వ్యక్తి ఒక్క పద్మ పురస్కారాన్ని పొందడమే చాలా అరుదు. మన తెలుగు బిడ్డ ప్రపంచ ప్రఖ్యాత గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ (జీర్ణకోశ పేగుల వైద్య నిపుణులు) డా: దువ్వూరి నాగేశ్వర రెడ్డి ఏకంగా మూడు పద్మ పురస్కారాలను భారత ప్రభుత్వం చేతుల మీదుగా స్వీకరించడం మన తెలుగు వారికే కాకుండా సమస్త భారతీయులకు, ప్రపంచవ్యాప్త వైద్యులకు గర్వకారణంగా నిలుస్తున్నది. ప్రస్తుతం ప్రపంచంలోనే అతి పెద్ద గ్యాస్ట్రోఎంటరాలజీ ఆసుపత్రి "ఏసియన్ గ్యాస్ట్రోఎంటరాలజీ హాస్పచల్"ను హైదరాబాదులో స్థాపించి జీర్ణకోశ పేగుల సంబంధ వ్యాధిగ్రస్థులకు అమూల్య వైద్యచికిత్సలు చేసి వారి కుటుంబాల ముఖాల్లో వెలుగులు నింపుతున్నారు. వైద్యరంగంలో చేసిన పవిత్ర సేవలకు గుర్తింపుగా భారత కేంద్ర ప్రభుత్వం చేత 2002లో పద్మ శ్రీ, 2016లో పద్మ భూషన్ అవార్డులను స్వీకరించి, నేడు 2025లో పద్మ విభూషన్‌కు కూడా ఎంపికైన డా: డి నాగేశ్వర రెడ్డికి మనసారా కృతజ్ఞతలు తెలియజేసే శుభ సందర్భమిది.

ఇంతింతై వటుడింతై ఆకాశమంత ఎత్తుకు ఎదిగిన చందం:

కర్నూల్ జిల్లా ఆలూర్‌కు చెందిన దువ్వూరి నాగేశ్వర రెడ్డి 18 మార్చి 1956లో విశాఖపట్నంలో జన్మించారు. విజయవాడలో ఇంటర్మీడియెట్, కర్నూలు మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్, మద్రాస్ మెడికల్ కళాశాలలో ఇంటర్నల్ మెడిసిన్‌లో ఎండి, అటుపైన చండీఘఢ్‌లో గ్యాస్ట్రోఎంటరాలజీ, పిజిఏ డీఎం పూర్తి చేసారు. 1978 నుంచి హైదరాబాదులో ప్రముఖ వైద్యులుగా, గ్యాస్ట్రోఎంటరాలజీ నిపుణులుగా నిమ్స్-హైదరాబాదు, గుంటూరు/గాంధీ మెడికల్ కాలేజీల్లో ప్రొఫెసర్‌గా సేవలు అందించిన తర్వాత హైదరాబాదులో 40 రకాల ప్రత్యేకతలతో కూడిన ప్రపంచ ప్రఖ్యాత "ఏసియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రోఎంటరాలజీ (ఏఐజి)" అత్యాధునిక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని స్థాపించి వైద్య సేవలు కొనసాగిస్తున్నారు. దశాబ్దం క్రితం హార్వర్డ్ యూనివర్సిటీ కోటి రూపాయల వేతనం ఆఫర్ చేసినప్పటికీ స్వదేశంలోనే సేవ చేయాలనే ఆకాంక్షతో ఇక్కడే తన వైద్య సేవలను కొనసాగిస్తూ, విదేశీ విద్యార్థులకు ఇక్కడే శిక్షణలు ఇస్తున్నారు.

డా: దువ్వూరి నాగేశ్వర రెడ్డిని వరించి పులకించిన పురస్కారాలు:

నేషనల్ అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఫెల్లోగా ఎన్నికైన డా: నాగేశ్వర రెడ్డి 2013లో ప్రపంచంలో సర్వోత్తమ "మాస్టర్ ఆఫ్ వరల్డ్ గ్యాస్ట్రోఎంటరాలజీ ఆర్గనైజేషన్ అవార్డు"ను షాంఘై, చైనాలో స్వీకరించారు. గ్యాస్ట్రోస్కోపీ పితామహుడిగా పేరొందిన "రుడాల్ఫ్ వి. షిండ్లర్" పేరున సర్వోన్నత ప్రతిష్టాత్మక క్రిస్టల్ అవార్డును సగర్వంగా స్వీకరించారు. 2009లో "అమెరికన్ సొసైటీ ఆఫ్ గ్యాస్ట్రోఇంటస్టైనల్ ఎండోస్కోపీ" సౌజన్యంతో ఇచ్చే "మాస్టర్ ఎండోస్కోపిస్ట్ అవార్డు"ను పొందారు. ఈ అవార్డును 'నోబెల్ ప్రైజ్ ఆఫ్ ఎండోస్కోపీ'గా కూడా పిలవడం జరుగుతున్నది. వీటితో పాటు 1995లో బి సి రాయ్ అవార్డు, 2021లోన పర్సన్ ఆఫ్ ది ఇయర్ సాక్షి ఎక్సలెన్స్ అవార్డు, ఎంపికైనారు. "పెరోరల్ ఎండోస్కోపిక్ మయోటమీ"ని పరిచయం చేసిన ప్రథముడు మన దువ్వూరి. ఎండోస్కోపీ పిత్తవాహిక చికిత్సకు ఉపయోగించే "నాగిస్టంట్"ను ఆవిష్కరించిన డా: దువ్వూరి ఎదిగిన కొద్దీ ఒదిగే అరుదైన వ్యక్తిత్వం. ప్రపంచ ఎండోస్కోపీ ఆర్గనైజేషన్‌కు అధ్యక్షుడిగా తొలి భారతీయుడు డా: నాగేశ్వర రెడ్డి. కోవిడ్-19 విపత్తు సమయంలో ప్రోటోకాల్స్ రూపొందించడం, తీసుకోవలసిన జాగ్రత్తలపై మార్గదర్శక పుస్తకం విడుదల చేయడం, వృద్ధులకు ఉచితంగా కోవిడ్ టీకాలు అందించడం లాంటి అనేక సేవలను అందించిన డా: దువ్వూరిని ఎంత ప్రస్తుతించినా తక్కువే అవుతుంది.

తెలుగు ప్రజల ఖ్యాతి, తెలుగు వైద్యుల గొప్పతనాన్ని మరోసారి దేశానికి కాకుండా ప్రపంచానికి చాటి చెప్పిన మన పద్మ విభూషనుడు డా: దువ్వూరి నాగేశ్వర రెడ్డి బహుముఖ ప్రజ్ఞాశాలి. గత నాలుగు దశాబ్దాలుగా వైద్య రంగంలో ఉంటూ పలు ఆవిష్కరణలు, పరిశోధనలు, రోగులకు సేవలు అందిస్తున్న ఆణిముత్యం డా: దువ్వూరికి శుభాకాంక్షలు తెలుపుదాం, ఆయనకు భారత రత్న లాంటి మరెన్నో ఘన పురస్కారాలు వరించాలని ఆశిద్దాం.

-డా॥బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

వరంగల్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం.. ఏడుగురు మృతి

వరంగల్ జనవరి 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్);వరంగల్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆదివారం మామునూరు వద్ద భారత్ పెట్రోల్ పంప్ సమీపం రైలు పట్టాల లోడుతో వెళ్తున్న లారీ అదుపుతప్పి ఆటోను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో రైలు పట్టాలు ఆటోపై పడ్డాయి. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న ఏడుగురు మృతి చెందారు. మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు.

మృతుల్లో ఇద్దరు మహిళలు, ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నట్లు తెలుస్తోంది.సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని రైలు పట్టాల కింద ఇరుక్కున్న నలుగురు వ్యక్తులు బయటకు తీసి చికిత్స కోసం సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. ఈఘటనలో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. లారీ ఖమ్మం నుంచి వరంగల్ కు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. రోడ్డుపై పడ్డ రైలు పట్టాలను జేసీబీ సాయంతో తప్పించారు. ఈ ప్రమాదంతో వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై రోడ్డుకిరువైపులా కిలోమీటర్ మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

ఇండోనేషియా అధ్యక్షునితో సంయుక్త పత్రికా సమావేశంలో పాల్గొన్న ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, జనవరి 27:భారత తొలి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఇండోనేషియా మన ముఖ్య అతిథిగా ఉంది. ఇప్పుడు మన 75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా, ఇండోనేషియా మరోసారి ఈ చిరస్మరణీయ సందర్భంలో భాగం కావడానికి అంగీకరించడం మాకు చాలా గర్వకారణం. ఈ సందర్భంగా, ఆ దేశ అధ్యక్షులు ప్రబోవో సహా వారి బృందానికి నేను హృదయపూర్వకంగా స్వాగతం పలుకుతున్నాను.

2018లో నేను ఇండోనేషియాను సందర్శించినప్పుడు, మేం మా భాగస్వామ్యాన్ని సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యంగా ముందుకు తీసుకెళ్లాం. ఈరోజు, వివిధ రంగాల్లో పరస్పర సహకారం గురించి ఆ దేశ అధ్యక్షులు ప్రబోవోతో మేం విస్తృత చర్చలు జరిపాం. రక్షణ రంగంలో మా సహకారాన్ని బలోపేతం చేయాలని, రక్షణ రంగ తయారీతో పాటు సప్లయ్ చెయిన్ వంటి రంగాల్లో కలిసి పనిచేయాలని మేం నిర్ణయించుకున్నాం.

సముద్ర భద్రత, సైబర్ భద్రత, ఉగ్రవాదాన్ని అణిచేయడం అలాగే తీవ్రవాదాన్ని నిర్మూలించడం వంటి రంగాల్లో సహకారానికి సైతం మేం ప్రాధాన్యమిచ్చాం. సముద్ర భద్రత, రక్షణ గురించి ఈరోజు సంతకం చేసిన ఒప్పందం నేరాల నివారణ, శోధన, రక్షణ అలాగే సామర్థ్యాలను పెంపొందించుట వంటి రంగాల్లో మా సహకారాన్ని బలోపేతం చేస్తుంది. గత కొన్ని సంవత్సరాలుగా, మా ద్వైపాక్షిక వాణిజ్యం వేగంగా అభివృద్ధి చెందింది. అలాగే గతేడాది, ఇది 30 బిలియన్ అమెరికన్ డాలర్ల మార్కును దాటింది.

ఈ చర్యలను మరింత ముందుకు తీసుకెళ్లే క్రమంలో, బహుముఖ మార్కెట్ యాక్సెస్, ట్రేడ్ బాస్కెట్ కోసం మేం చర్చించాం. ఈ ప్రయత్నాల్లో ప్రైవేట్ రంగం సైతం సమాన భాగస్వామిగా ఉంది. ఈరోజు నిర్వహించిన సీఈవో ఫోరమ్ సమావేశాన్ని అలాగే ప్రైవేట్ రంగంలో ఖరారైన ఒప్పందాలను మేం స్వాగతిస్తున్నాం. ఫిన్‌టెక్, కృత్రిమ మేధ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని కూడా మేం నిర్ణయించాం.

ఆరోగ్యం, ఆహార భద్రత రంగాల్లో, మధ్యాహ్న భోజన పథకం, ప్రజా పంపిణీ వ్యవస్థల నుండి నేర్చుకున్న విషయాలు, అనుభవాలను భారత్ ఇండోనేషియాతో పంచుకుంటోంది. ఇంధనం, ముఖ్య ఖనిజాలు, సైన్స్, టెక్నాలజీ, అంతరిక్షం అలాగే ఎస్‌టీఈఎమ్ ఎడ్యుకేషన్ వంటి రంగాల్లో సైతం ఇరుదేశాలు కలిసి పనిచేయాలని మేం నిర్ణయించాం. ఇరు దేశాల విపత్తు నిర్వహణ అథారిటీలు సైతం సంయుక్త కార్యాచరణ కోసం కలిసి పనిచేస్తాయి.

భారత్, ఇండోనేషియా బంధం వేల సంవత్సరాల నాటిది. రామాయణ, మహాభారతాల నుండి ప్రేరణ పొందిన కథలు, 'బలి జాత్ర' మన రెండు గొప్ప దేశాల మధ్య నాటి సాంస్కృతిక, చారిత్రక సంబంధాలకు సజీవ సాక్ష్యాలు. బౌద్ధ బోరోబుదూర్ ఆలయం తర్వాత, ఇప్పుడు ప్రంబనన్ హిందూ ఆలయ పరిరక్షణకు సైతం భారత్ సహకారం అందించడం నాకు చాలా ఆనందంగా ఉంది.

అదనంగా, 2025 సంవత్సరాన్ని ఇండో-ఆసియాన్ పర్యాటక సంవత్సరంగా జరుపుకోనున్నాం. ఇది భారత్ - ఇండోనేషియా మధ్య సాంస్కృతిక వినిమయం, పర్యాటక రంగాలకు ప్రోత్సాహం అందిస్తుంది.

ఆసియాన్, ఇండో-పసిఫిక్ ప్రాంతాల్లో ఇండోనేషియా మా ముఖ్యమైన భాగస్వామిగా ఉంది. ఈ మొత్తం ప్రాంతంలో శాంతి, భద్రత, శ్రేయస్సు అలాగే నియమాల ఆధారిత జీవనాన్ని కొనసాగించడానికి ఇరు దేశాలు కట్టుబడి ఉన్నాయి. అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా స్వేచ్ఛాయుతమైన జల, వాయు రవాణాకు భరోసా కల్పించుటకు మేం అంగీకారానికి వచ్చాం.

మా యాక్ట్ ఈజీ పాలసీలో, ఆసియాన్ ఐక్యంగా, కేంద్ర స్థానంగా ఉండేందుకు మేం ప్రాధాన్యమిచ్చాం. జీ-20, ఆసియాన్ అలాగే హిందూ మహాసముద్ర రిమ్ అసోసియేషన్ వంటి వేదికలపై మేం కలిసి పనిచేయుటను కొనసాగించనున్నాం.

ఇప్పుడు బ్రిక్స్‌లో ఇండోనేషియా సభ్యత్వాన్ని మేం స్వాగతిస్తున్నాం. ఈ అన్ని వేదికల్లో, గ్లోబల్ సౌత్ దేశాల ప్రయోజనాలు, ప్రాధాన్యాల కోసం మేం సమన్వయంతో, పరస్పర సహకారంతో పని చేస్తాం.

రేపటి మా గణతంత్ర దినోత్సవానికి ముఖ్య అతిథిగా మీరు భారతదేశానికి రావడం మాకు ఎంతో గర్వకారణం. ఈ కార్యక్రమంలో మొదటిసారిగా ఇండోనేషియా కవాతు బృందాన్ని చూడటానికి మేమంతా ఆసక్తిగా ఉన్నాం. మరోసారి, మీకు, మీ ప్రతినిధి బృందానికి భారత్ హృదయపూర్వక స్వాగతం పలుకుతోంది.

భారత్ 76వ గణతంత్ర దినోత్సవం.. ఫ్రాన్స్ అధ్యక్షుడు, ఐర్లాండ్ ప్రధానిల శుభాకాంక్షలు ధన్యవాదాలు తెలిపిన ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, జనవరి 27:భారత్ 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ఫ్రాన్స్ అధ్యక్షుడు శ్రీ ఇమ్మేన్యుయెల్ మేక్రోన్‌కు, ఐర్లాండ్ ప్రధాని శ్రీ మైఖేల్ మార్టిన్‌కు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు ధన్యవాదాలు తెలియజేశారు.

ఫ్రాన్స్ అధ్యక్షుడు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పొందుపరిచిన ఒక సందేశానికి శ్రీ మోదీ స్పందిస్తూ:

"నా ప్రియ మిత్రుడు, అధ్యక్షుడు శ్రీ ఇమ్మేన్యుయెల్ మేక్రోన్ భారత్ 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మీరు ఎంతో ఆప్యాయంగా మీ శుభాకాంక్షలను తెలియజేసినందుకు మిమ్మల్ని అభినందిస్తున్నాను.

కిందటి ఏడాది ఇదే రోజు మీరు భారత్‌కు వచ్చి, ఈ వేడుకల్లో పాలుపంచుకోవడం మన వ్యూహాత్మక భాగస్వామ్యంలోనూ, చిరకాలంగా కొనసాగుతూ వస్తున్న మైత్రిలోనూ నిజంగా ఓ మేలిమలుపు. మానవాళికి మేలైన భవిష్యత్తును అందించే దిశగా మనం కలిసి క?షి చేస్తున్న క్రమంలో, త్వరలోనే ప్యారిస్‌లో నిర్వహించే ఏఐ యాక్షన్ సమిట్ లో మీతో భేటీ కావడానికి నేను ఆసక్తితో ఎదురుచూస్తున్నాను'' అని పేర్కొన్నారు.

సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఐర్లాండ్ ప్రధాని పోస్టుకు శ్రీ మోదీ సమాధానమిస్తూ:

"ప్రధాని శ్రీ మైఖేల్ మార్టిన్ మీరు ఆత్మీయంగా శుభాకాంక్షలు తెలియజేసినందుకు మీకు ధన్యవాదాలు. ప్రజాస్వామ్యం పట్ల ఉమ్మడి విశ్వాసం, సమ్మకం పునాదులుగా భారత్‌కు, ఐర్లాండుకు మధ్య చాలాకాలంగా కొనసాగుతూవస్తున్న సంబంధాలు రాబోయే కాలాల్లో సైతం మరింత బలపడతాయని నేను నమ్ముతున్నాను" అని పేర్కొన్నారు.

ఉస్మానియా హాస్పిటల్ ను చంచల్గూడా జైలు తరలించాలి

-టిడిపి రాష్ట్ర నాయకుడు కేడి దినేష్

హైదరాబాద్ జనవరి 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్); 76వ గణతంత్ర దినోత్సవం పండుగ సందర్భంగా ఆదివారం గోషామహల్ పోలీస్ గ్రౌండ్ చుట్టూ వృద్ధులు మహిళలు పిల్లలు చిన్న చిన్న ఇల్లులు చిన్న రోడ్డు మరియు 50 వేల ప్రజలకి గోషామహల్ ప్లే గ్రౌండ్ ఒకటే చంచల్ గుడా జైల్ దగ్గర నిరసన తెలిపారు..ఉంది ఇక్కడ ఉస్మానియా హాస్పిటల్ నిర్వహించద్దని ప్రభుత్వంకి విజ్ఞప్తి చెసారు. ఈ మేరకు ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర నాయకుడు కేడి దినేష్ మాట్లడుతు గతంలో టిడిపి హయాంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు ముషీరాబాద్ లో ఉన్న అతిపెద్ద జెల్ ని చర్లపల్లి కి తరలించారు. అక్కడ గాంధీ హాస్పిటల్ అతి పెద్దగా కట్టి ప్రజలకి అన్ని సౌకర్యం లభించేలాగా కట్టారు, అదేవిధంగా అతిపెద్దైన చంచల్గూడా జైల్ సిటీ మధ్యలో లేకుండా సిటీ అవుతల ప్రభుత్వం తరలించాలని మరియు ఉస్మానియా హాస్పిటల్ ఈ కేంద్ర కారాగరమ చంచల్గూడా జైలు హైదరాబాదు లో తరలించాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తిచేసారు. దానికి మీ తోచిన పేరు పెట్టుకోండి మలక్పేట్ స్టేషన్ మరియు మెట్రో స్టేషన్ మరియు అతిపెద్ద రోడ్డు ఉన్న ఉస్మానియా హాస్పిటల్ ఇక్కడే పెట్టాలని అని కోరారు. ఈ కార్యక్రమం లో మరియు ప్రేమ్ ప్రకాష్ శర్మ, డి గోపాల్ రావు అడ్వకేట్, ప్రదీప్ మిశ్రా మరియు రామ్ చందర్ పూజారి

ప్రపంచంలోని 31 చిత్తడి నేల నగరాల జాబితాలో చేరిన ఇండోర్, ఉదయ్‌పూర్‌లను అభినందించిన ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, జనవరి 27:ప్రపంచంలోని 31 చిత్తడి నేల నగరాల జాబితాలో చేరిన ఇండోర్, ఉదయ్‌పూర్‌లను ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈరోజు అభినందించారు. ఈ గుర్తింపు సుస్థిర అభివృద్ధి, ప్రకృతి - పట్టణాభివృద్ధి మధ్య సమతుల్యత పెంపొందించడం పట్ల భారతదేశ బలమైన నిబద్ధతను ప్రతిబింబిస్తుందని ఆయన వ్యాఖ్యానించారు.

సామాజిక మాధ్యమం ఎక్స్ లో కేంద్ర మంత్రి శ్రీ భూపేంద్ర యాదవ్ చేసిన పోస్టుకు ప్రతిస్పందిస్తూ, ప్రధానమంత్రి ఇలా అన్నారు:

"ఇండోర్, ఉదయ్‌పూర్‌లకు అభినందనలు! ఈ గుర్తింపు సుస్థిరమైన అభివృద్ధి, ప్రకృతి-పట్టణాభివృద్ధి మధ్య సామరస్యాన్ని పెంపొందించడం పట్ల మన బలమైన నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ఈ ఘనత మన దేశవ్యాప్తంగా పచ్చదనం, పరిశుభ్రత, మరింత పర్యావరణ అనుకూలమైన పట్టణాల దిశగా కృషి చేయడంలో ప్రతి ఒక్కరినీ ప్రేరేపించగలదని ఆశిద్దాం."

ఎలక్ట్రానిక్ మీడియా (టీవి) విభాగంలో ఓటరు అవగాహనకు ఇసిఐ మీడియా పురస్కారం దూరదర్శన్‌కు గర్వకారణం

న్యూఢిల్లీ, జనవరి 27:ఓటరు అవగాహన, ఎడ్యుకేషన్ గురించి సంపూర్ణ, సమగ్ర ప్రచారానికిగానూ ఎలక్ట్రానిక్ మీడియా విభాగంలో ప్రతిష్టాత్మక పురస్కారాన్ని దూరదర్శన్ సగర్వంగా అందుకుంది.

2024 లోక్‌సభ ఎన్నికల సందర్భంగా సమాచారాత్మక, బాధ్యతాయుతమైన ఓటింగ్ ప్రాముఖ్యతను ప్రధానంగా ప్రచారం చేసిన "చునావ్ కా పర్వ్ దేశ్ కా గర్వ్" సిరీస్ సహా దాని ప్రభావవంతమైన కవరేజీ కోసం దూరదర్శన్‌కు ఈ గుర్తింపు లభించింది.

భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము చేతులమీదుగా పురస్కారం అందుకుంటున్న దూరదర్శన్ డీజీ శ్రీమతి కాంచన్ ప్రసాద్

2024 పార్లమెంటరీ ఎన్నికల సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహించిన ఈ ప్రచారం ద్వారా పౌరులకు సమాచారం అందించడం, వారిని క్రియాశీలం చేయడంలో దూరదర్శన్ నిబద్ధతను ప్రదర్శించింది. ఇందులో భాగంగా ఉన్నవి:

-వినూత్న కార్యక్రమాలు: ఓటరు అవగాహన కోసం 30 లఘు చిత్రాల రూపకల్పన, ప్రసారం.

- బహుభాషా ప్రచారం: డిడి నేషనల్, డిడి ఇండియా, డిడి న్యూస్ ఛానెళ్లలో విస్తృత ప్రచారం ద్వారా, దేశంలోని ప్రతి మూలకు సందేశాలు చేరేలా చూసుకోవడం.

-ఆకర్షణీయమైన ప్రకటనలు: ప్రజాస్వామ్య పండుగలో లక్షలాది మందిని ఉత్సాహంగా పాలుపంచుకునేలా ప్రేరేపించే లక్ష్యంతో ఆకర్షణీయమైన ఒ-బ్యాండ్ ప్రకటనలు, మగ్ బ్రాండింగ్, ప్రకటనలు (45 సెకన్లు/స్పాట్‌లు) ప్రసారం చేయడం.

తన సృజనాత్మక, సమ్మిళిత విధానం ద్వారా, దూరదర్శన్ ప్రజాస్వామ్య ప్రక్రియకు తమ వంతు సహకారం అందించేందుకు దేశవ్యాప్తంగా ఓటర్లను, ముఖ్యంగా మొదటిసారి ఓటు హక్కు వినియోగించుకునే యువతను శక్తిమంతం చేసింది.

రైతు కూలీలకు ఏడాదికి 12 వేలు

-మార్చి 31 వరకు పథకాలు అమలు..
--కెసిఆర్ కు ప్రతిపక్ష నేత హోదా దండగ
-కాళేశ్వరం కూలిన కోటి మెట్రిక్ టన్నుల ధాన్యం పండింది
-చంద్రవంచలో సిఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు
-నాలుగు ప్రభుత్వ పథకాలు ప్రారంభం
-ఇందిరమ్మ రాజ్యం అంటే?. రైతు రాజ్యం? ప్రజా ప్రభుత్వం
-వ్యవసాయం అంటే దండగ కాదు? పండుగ..
-ఆదివారం కాబట్టి అర్ధరాత్రి 12 గంటలు దాటగానే ఎకరాకు 6000 చొప్పున రైతు ఖాతాలో రైతు భరోసా నగదు జమ

మహబూబ్ నగర్ జనవరి27 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం ప్రజా పాలన కొనసాగుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారంగా వివిధ సంక్షేమ పథకాలను అమలు పరుస్తుందని, ప్రజా పాలనలో ప్రజలే రాజులు ప్రజలే పాలకులు అని, ఇందిరమ్మ రాజ్యం అంటే రైతు రాజ్యం, ప్రజా ప్రభుత్వం అని తెలియజేశారు. ఆదివారం కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గి మండలంలో చంద్రవంచ గ్రామంలో నాలుగు సంక్షేమ పథకాలను లాంఛనంగా ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలు మార్చి 31 వరకు అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు భూమికి విత్తనానికి ఎంత అనుబంధ ఉందో రైతుకు కాంగ్రెస్ అంతా అనుబంధం ఉందని స్పష్టం చేశారు. వ్యవసాయం అంటే దండుగ కాదు పండుగ అని ఆనాడే కాంగ్రెస్ నిరూపించిందని ముఖ్యమంత్రి అన్నారు. సంక్షేమ పథకాలు అమలు పరచడానికి అధికారులను ప్రజల వద్దకే పంపి గ్రామసభలలో లబ్దిదారులను గుర్తించడం జరిగిందని ముఖ్యమంత్రి అన్నారు. గత ప్రభుత్వం పది సంవత్సరాల్లో ఏనాడైనా గ్రామసభలు నిర్వహించి ప్రజలకు రేషన్ కార్డు ఇచ్చిందా అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు.చంద్రవంచ గ్రామం నుంచి ప్రభుత్వం చేపట్టిన నాలుగు పథకాలను ప్రారంభించడం సంతోషంగా ఉందని, గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. కొడంగల్ నియోజక వర్గానికి రాష్ట్రంలో ప్రత్యేక స్థానం ఉంటుందని, రైతుకు కాంగ్రెస్ కు చాలా అనుబంధం ఉందని, ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు



ఉచిత కరెంట్ ఇచ్చిందని, ఆనాడు 78 వేల కోట్లతో రైతులకు రుణమాఫీ చేసిందని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఆనాడు చేసిన మంచి పనులను వారసత్వంగా తీసుకుని ఈ ప్రభుత్వం ప్రజా పాలన అందిస్తోందని పేర్కొన్నారు. రైతులకు మొదట విడతలో 7 వేల కోట్ల రూపాయలు వారి ఖాతాలో జమ చేశామని, రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ కే దక్కుతుందని, దేశంలో ఎక్కడ కు?డా రుణమాఫీ చేయని విధంగా తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపించిందన్నారు.

55 వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామని, ఆడబిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం అందుబాటులోకి తీసుకొచ్చామని, ఉచిత బస్సు స్కీమ్ ద్వారా 4 వేల కోట్ల రూపాయలు ఆర్టీసీ కార్పొరేషన్ కు కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించిందన్నారు.ఈ రోజు రాత్రి 12 గంటల తరువాత రైతు భరోసా ద్వారా రైతుల ఖాతాలో ఎకరాకు 6 వేల రూపాయలు అకౌంట్ లో జమ చేయబోతున్నాం అని ముఖ్యమంత్రి స్పష్టంగా చెప్పారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా భూమి లేని 10 లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూరనుందని, కొడంగల్ నియోజకవర్గంలో గత ప్రభుత్వం ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇవ్వలేదన్నారు. మార్చి 31 నాటికి నియోజకవర్గంలో 3500 ఇండ్లు కట్టిస్తామని, రాబోయే నాలుగేళ్లలో ఈ ప్రాంతంలో 15 వేల నుంచి 20 వేల ఇందిరమ్మ ఇండ్లు కొడంగల్ లో నియోజక వర్గంలో కట్టించి తీరుతానని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

బిఆర్ఎస్ కు రేషన్ కార్డు ఇవ్వాలన్న సోయి లేదని ధ్వజమెత్తారు. కానీ మా ప్రభుత్వం రేషన్ కార్డు ప్రతి పేదవాడికి అందాలని సంకల్పించిందన్నారు. క్రమం తప్పకుండా అధికారులను గ్రామాల్లోకి పంపించి ప్రజాపరిపాలనలో ప్రజలకు మేలు చేసేలా ప్రయత్నం చేశామన్నారు. ప్రజల దగ్గరికే తానే వచ్చానని, రాష్ట్ర స్థాయి అధికారి నుంచి మొదలుకుని ప్రతి ఒక్క అధికారి ప్రజల వద్దకు వస్తున్నారని, ప్రజాపాలన అంటే ఇది అని, ప్రజల కోసం పని చేసే ప్రభుత్వం మాది అని రేవంత్ తెలిపారు. గత పాలనలో ఈ పరిస్థితి ఉందా?.. దొరల పాలన కొనసాగించారని ధ్వజమెత్తారు. అర్హులైన లబ్ధిదారులకు పారదర్శకంగా పథకాలు అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, పాలమూరు రంగారెడ్డి, నారాయణపేట సాగునీటి పథకాలు పూర్తి చేస్తామని, బిఆర్ ఎస్ ప్రభుత్వం నాలుగు కోట్ల ప్రజల సంక్షేమం పట్టించుకోలేదని, 13 నెలల కాలంలో ఒక్కసారైనా ప్రధాన ప్రతిపక్ష నాయకుడు అసెంబ్లీ కి వచ్చారా? అని రేవంత్ రెడ్డి నిలదీశారు.ఆయనకు బాధ్యత లేదా అని అడిగారు. కొడంగల్ నియోజక వర్గంలో పరిశ్రమలు తీసుకురావాలని ప్రభుత్వం కృషి చేస్తోందని, పరిశ్రమలు తీసుకుసుంటే అధికారులపై దాడులు చేయిస్తున్నారు, ఇది న్యాయమా? అని మండిపడ్డారు. ఈ ప్రాంతంలో అభివృద్ధి జరగవద్దా?, మన పిల్లలకు ఉద్యోగ కల్పన కోసం పరిశ్రమలు తీసుకరావాలని చూస్తుంటే బిఆర్ ఎస్ రెచ్చగొడుతుందన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధిని బిఆర్ఎస్ అడ్డుకుంటుందని రేవంత్ రెడ్డి దుయ్యబట్టారు. కొడంగల్ నియోజక వర్గ ప్రజలకు ఎల్లప్పుడు తన సోదరుడు తిరుపతి రెడ్డి అండగా ఉంటారని, కొడంగల్ ప్రజల కోసం మా సొంత భూములు ఇచ్చామని, మార్చి 31 లోపల ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తామన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా 10 లక్షల కుటుంబాలకు 6 వేల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారు. రేషన్ కార్డులు కుడా పూర్తి చేస్తామని, రైతు భరోసా కుడా మార్చి 31 లోపు వారి అకౌంట్లలో ఎకరాకు 6 వేల రూపాయలు జమ అవుతాయని తెలిపారు.

పెట్టుబడుల ఆకర్షణలో లోకేష్ పాత్ర కీలకం.. కేశినేని చిన్ని

అమరావతి, జనవరి 27:రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడంలో మంత్రి లోకేష్ కీలక పాత్ర పోషిస్తున్నారని విజయవాడ పార్లమెంట్ సభ్యుడు కేశినేని శివన

ఎన్‌సిసి' కేడెట్లు.. 'ఎన్ఎస్ఎస్' వలంటీర్లు.. గిరిజన అతిథులు.. శకట కళాకారులతో ప్రధానమంత్రి మాటామంతి

న్యూఢిల్లీ, జనవరి 27: ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నిన్న (జనవరి 24న) గణతంత్ర దినోత్సవ కవాతులో పాల్గొనబోతున్న 'ఎన్‌సిసి' కేడెట్లు, 'ఎన్ఎస్ఎస్' వలంటీర్లు, గిరిజన అతిథులు, శకట కళాకారులతో ఢిల్లీలోని లోక్ కళ్యాణ్ మార్గ్‌లోగల తన నివాసంలో ముచ్చటించారు. దేశ ప్రధానిని ప్రత్యక్షంగా కలుసుకోవడంపై వారంతా ఎంతో సంతోషం ప్రకటించగా- ''ఇది భారత ప్రజాస్వామ్య శక్తికి నిదర్శనం'' అని ఆయన వ్యాఖ్యానించారు.

ముందుగా బీహార్‌లోని ముంగేర్ నుంచి వచ్చిన వారితో మాట్లాడిన ప్రధాని- ముంగేర్ గడ్డపై తనకెంతో గౌరవమని పేర్కొన్నారు. యోగాకు నెలవుగా ఈ ప్రాంతం అంతర్జాతీయ ప్రాచుర్యం పొందిందని, నేడు యావత్ ప్రపంచం యోగాను అనుసరిస్తున్నదని గుర్తు చేశారు.

ప్రధానిని కలిసిన వారిలో ఒక మహిళ మాట్లాడుతూ- స్వచ్ఛ భారత్ మిషన్, జాతీయ ఆరోగ్య మిషన్ వంటి కార్యక్రమాలు దేశ ప్రగతికి తోడ్పడటమే గాక యువతను విశేషంగా ఆకర్షించాయని చెప్పారు. ప్రధానమంత్రి ఒక అయస్కాంతంలా అందర్నీ ఆకర్షిస్తున్నారని ఇటువంటి వ్యక్తిత్వంగల నాయకుడు జాతిని నడిపించడం దేశానికి ఎంతో గర్వకారణమని అభివర్ణించారు. దీనిపై ప్రధాని స్పందిస్తూ- దేశంలోని 140 కోట్ల మంది భారతీయులు పరిశుభ్రత పరిరక్షణ సంకల్పం పూనితే, భారత్ సదా పరిశుభ్రంగానే ఉంటుందని శ్రీ మోదీ స్పష్టం చేశారు.

ఒడిషాకు ప్రాతినిధ్యం వహిస్తున్న మరొకరు- విజయానికి వాస్తవ నిర్వచనం ఏమిటని శ్రీ మోదీని వాకబు చేయగా... వైఫల్యాన్ని పట్టించుకోకపోవడమేనని ఆయన బదులిచ్చారు. వైఫల్యాన్ని అంగీకరించడమంటే విజయానికి శాశ్వతంగా దూరం కావడమేనంటూ- దాన్నుంచి పాఠం నేర్చినవారే శిఖరాగ్రానికి చేరగలరని స్పష్టీకరించారు. వైఫల్యంతో కుంగిపోరాదని, అలాంటి అనుభవం నుంచి ప్రత్యామ్నాయం అన్వేషించగల స్ఫూర్తిని ప్రదర్శించాలని చెప్పారు. అలా చేయగలిగితేనే అంతిమంగా ఉన్నత శిఖరాలు చేరగలమని ప్రధానమంత్రి స్పష్టం చేశారు.

మీకు ప్రేరణనిచ్చేది, మీలో పునరుత్తేజం నింపేది ఏమిటని మరొకరు ప్రశ్నించగా- "మీలాంటి యువతీయువకులను తరచూ కలుసుకోవడం నాకెంతో ఉత్తేజాన్ని, ప్రేరణను ఇస్తుంది" అని ప్రధాని వ్యాఖ్యానించారు. దేశంలోని రైతుల గురించి ఆలోచిస్తే- వారు నిత్యం ఎన్ని గంటలపాటు అవిశ్రాంతంగా పనిచేస్తారో తనకు అర్థమవుతుందన్నారు. అలాగే సైనికులను జ్ఞాపకం చేసుకుంటే- సరిహద్దుల వద్ద గంటలకొద్దీ కాపలా విధులు నిర్వర్తిస్తుండటం తనకు గుర్తుకొస్తుందని పేర్కొన్నారు. ఈ విధంగా దేశంలో ప్రతి ఒక్కరూ చాలా కష్టపడుతుంటారని, మనమంతా వారిని గమనిస్తూ ఆ తరహాలో జీవించడానికి యత్నించాలన్నారు. అలాంటి వారిని ఆదర్శంగా తీసుకుంటే విశ్రాంతి తీసుకునే హక్కు కూడా మనకు లేదనిపిస్తుందని ప్రధాని స్పష్టం చేశారు. కర్తవ్య నిర్వహణలో వారంతా అంకిత భావం ప్రదర్శిస్తున్న కారణంగానే దేశంలోని 140 కోట్ల మంది పౌరులు తనకూ బాధ్యతలు అప్పగించారని ఆయన పేర్కొన్నారు.

నిత్యం తెల్లవారుజామున నిద్రలేచే అలవాటు జీవితంలో ఎంతో ప్రయోజనకరమని ప్రధాని అన్నారు. లోగడ తాను 'ఎన్‌సిసి' కేడెట్‌గా ఉన్నానని, శిబిరాలలో పాల్గొనే వేళ ఉదయాన్నే నిద్రలేచే అలవాటు తనకెంతో క్రమశిక్షణ నేర్పిందని గుర్తుచేసుకున్నారు. అలా ఉదయాన్నే నిద్రలేచే తన అలవాటును నేటికీ ఎంతో విలువైన ఆస్తిగా పరిగణిస్తానని చెప్పారు. దీనివల్ల ప్రపంచం మేల్కొనడానికి ముందే తన పనుల్లో అధికశాతం పూర్తిచేసే అవకాశం లభిస్తుందన్నారు. యువతరం కూడా ఉదయాన్నే నిద్రలేవడం అలవాటు చేసుకోవడమేగాక జీవితాంతం కొనసాగించడం ఎంతో ఉపయోగకరమని ఉద్బోధించారు.

మహనీయుల నుంచి నేర్చుకోవాల్సింది ఎంతో ఉంటుందని, ఆ మేరకు ఛత్రపతి శివాజీ మహారాజ్ సహా ప్రతి గొప్ప వ్యక్తి జీవితం నుంచి విశిష్ట లక్షణాలను అలవరచుకోవాల్సిన అవసరం ఎంతయినా ఉందని ప్రధాని స్పష్టం చేశారు. ఈ మేరకు మునుపటి గొప్ప నాయకుల జీవితాల నుంచి తాను నేర్చుకున్న పాఠాలను నేడు దేశ సేవకు అన్వయించడంలోని ప్రాముఖ్యాన్ని విశదీకరించారు.

గణతంత్ర దినోత్సవ కార్యక్రమ సన్నాహాల సందర్భంగా ఇతరుల నుంచి నేర్చుకున్న అంశాలేమిటో తెలపాల్సిందిగా ఒక యువతిని ప్రధాని కోరారు. దీనిపై ఆమె స్పందిస్తూ- "స్నేహం పెంచుకోవడం, వివిధ ప్రాంతాల నుంచి వచ్చినవారితో సంభాషించడం, సమైక్య భారత్ నిర్మాణంలో ఏకీకృతం కావడం" అని బదులిచ్చారు. సంక్లిష్ట సమయాల్లో అన్ని రకాలుగా సర్దుకుపోవడం గురించి కూడా ఈ అనుభవం నేర్పిందన్నారు. ఈ సందర్భంగా కశ్మీర్ పండిట్ కుటుంబ యువతి ఒకరు మాట్లాడుతూ... ఈ కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా స్వతంత్రంగా జీవించడం ఎలాగో తనకు అలవడిందని చెప్పడంపై శ్రీ మోదీ హర్షం వ్యక్తం చేశారు. మునుపెన్నడూ ఇంటి పనులు చేయని తనకు, ఇక్కడ ప్రతి పనీ స్వయంగా చేసుకోవడం ఓ గణనీయ అనుభవమని ఆమె తెలిపారు. ఇంటికి తిరిగి వెళ్లాక తన చదువుతోపాటు ఇకపై ఇంటి పనులలో తల్లికి చేదోడువాదోడుగా ఉండాలని సంకల్పించినట్లు తెలిపారు.

కుటుంబమంటే తల్లిదండ్రులు, తోబుట్టువులు, బంధుమిత్రులు మాత్రమే కాదని, ఇక్కడి స్నేహితులు, నీ నియర్లతో కూడిన ఉమ్మడి కుటుంబమని తనకు అర్థమైందంటూ ఒక యువకుడు తన అనుభవాన్ని వంచుకోగా, ప్రధానమంత్రి భావోద్వేగంతో కదిలిపోయారు. ఇది జీవితాంతం గుర్తుండిపోయే అమూల్యమైన పాఠమని ఆ యువకుడు పేర్కొన్నారు. దీనిపై స్పందిస్తూ- "ఏక్ భారత్ - శ్రేష్ఠ భారత్" స్ఫూర్తిని స్వీకరించడం ఈ అనుభవంలోని ఒక ముఖ్యమైన పాఠమని శ్రీ మోదీ వ్యాఖ్యానించారు.

గణతంత్ర దినోత్సవ కవాతుకు ఎంపిక కావడం, కాకపోవడం గురించి శ్రీ మోదీ ప్రశ్నించగా- ఎంపిక కావడం లేదా కాకపోవడంతో నిమిత్తం లేకుండా ఒక ప్రయత్నం చేయడమే ఓ కీలక విజయమని ఒకరు బదులిచ్చారు. దీని ప్రధాని స్పందిస్తూ- ఫలితంతో సంబంధం లేకుండా అత్యుత్తమ ప్రతిభా ప్రదర్శనే అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు.

కార్యక్రమ సన్నాహాల్లో భాగంగా ఒక నెలపాటు ఇక్కడ గడిపినవారు తమ స్నేహితులు, కుటుంబ సభ్యులతో వీడియో కాన్ఫరన్స్ ద్వారా సంభాషించగలిగారని ప్రధాని గుర్తు చేశారు. మనను 'వికసిత భారత్' వైపు నడిస్తున్న సాంకేతిక పరిజ్ఞానం, డిజిటల్ ఇండియా కార్యక్రమాలే ఇందుకు దోహదం చేశాయని ఆయన స్పష్టం చేశారు. భారత్ తరహాలో అతి చౌకగా డేటా లభ్యమయ్యే దేశాలు ప్రపంచంలో కొన్ని మాత్రమేనన్నారు. కాబట్టే, నిరుపేదలు కూడా నేడు వీడియో కాన్ఫరెన్స్ సదుపాయం ద్వారా తమ ఆప్తులతో హాయిగా మాట్లాడగలుగుతున్నారని తెలిపారు. అలాగే మీలో ఎందరు 'యుపిఐ', డిజిటల్ చెల్లింపు సదుపాయాలను వాడుతున్నారంటూ ప్రశ్నించిన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ- ఇవాళ నవతరం జేబులో నగదుతో కాకుండా మొబైల్ ఫోన్‌తో బయటకు వెళ్తున్నదని చమత్కరించారు.

'ఎన్‌సిసి'లో చేరకముందు, చేరిన తర్వాత అనుభవాల రీత్యా అంతకుముందు తెలియని, ఇప్పుడు తెలుసుకున్న విలువైన అంశాలేమిటని శ్రీ మోదీ ప్రశ్నించారు. దీనిపై ఒకరు బదులిస్తూ- సమయ పాలన-నిర్వహణ, నాయకత్వ లక్షణాలను అలవరచుకున్నామని తెలిపారు. మరొకరు జవాబిస్తూ- తాను నేర్చుకున్న అతి ముఖ్యమైన పాఠం ప్రజా సేవ అని చెప్పారు. అలాగే రక్తదాన శిబిరాల నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత వంటివి కూడా నేర్చుకున్నానని వివరించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 'మై భారత్' లేదా 'మేరా యువ భారత్' వేదిక గురించి ప్రధాని ప్రస్తావించారు. దేశవ్యాప్తంగా 3 కోట్ల మందికిపైగా యువత ఈ వేదికలో నమోదైనట్లు గుర్తుచేశారు. అలాగే తనను కలిసిన బృందంలోని సభ్యులు చాలామంది 'వికసిత భారత్'పై చర్చలు, క్విజ్, వ్యాస రచన, వక్తృత్వం వగైరా పోటీల్లో విశేష ప్రతిభను ప్రదర్శించారని ఆయన వివరించారు. దేశవ్యాప్తంగా సుమారు 30 లక్షల మంది ఈ కార్యకలాపాల్లో పాలుపంచుకున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో 'మై భారత్' పోర్టల్‌లో త్వరగా పేర్లు నమోదు చేసుకోవాలని శ్రీ మోదీ సూచించారు.

మన దేశాన్ని 2047 నాటికి 'వికసిత భారత్' రూపొందించడంపై భారత్‌తోపాటు భారతీయుల లక్ష్యాన్ని ప్రధాని ప్రస్తావించారు. దేశంలోని 140 కోట్ల మంది పౌరులు ఏదైనా సానుకూల సంకల్పం పూనితే, దాన్ని సాకారం చేయడం అసాధ్యమేమీ కాదని వ్యాఖ్యానించారు. "మన కర్తవ్య నిబద్ధతతో అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణంలో మనం ఒక కీలక శక్తిగా మారగలం" అంటూ వారిలో ఉత్సాహం నింపారు.

తల్లిని ఎంతగా ప్రేమిస్తారో.. భూమాతను కూడా అంతగా ప్రేమించేవారు మనలో ఎందరున్నారంటూ ప్రశ్నించిన శ్రీ మోదీ- అలాంటి వారంతా తల్లిపట్ల, భూమి తల్లి మీద గౌరవాదరాలకు ప్రతీక అయిన 'అమ్మ పేరిట ఓ మొక్క' కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఆ మేరకు ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరిట ఏదో ఒక మొక్కను నాటడమే కాకుండా అది పచ్చగా ఎదిగేలా నిరంతరం శ్రద్ధ వహించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం తొలి లబ్ధిదారు భూమాతనేనని ఆయన వ్యాఖ్యానించారు.

అరుణాచల్ ప్రదేశ్కు ప్రాతినిధ్యం వహించే ఒక వ్యక్తితో శ్రీ మోదీ మాట్లాడుతూ- భారత్‌లో సూర్యుని తొలి కిరణం ప్రసరించేది ఈ గడ్డపైనేనని ఆ రాష్ట్రం విశిష్టతను వివరించారు. అలాగే అరుణాచల్ ప్రజలు "రామ్ రామ్" లేదా "నమస్తే" అని కాకుండా "జై హింద్" అంటూ పరస్పర అభివాదం చేసుకుంటారని గుర్తుచేశారు. అక్కడి ప్రజల వైవిధ్యం, కళ, ప్రకృతి సౌందర్యం, ప్రేమాభిమానాలను అందరూ చవిచూడాలని ప్రధాని అభిలషించారు. మిజోరం, మణిపూర్, నాగాలాండ్, సిక్కిం, త్రిపుర, అస్సాం, మేఘాలయ సహా యావత్ అష్టలక్ష్మి' ప్రాంతాన్ని సందర్శించాల్సిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈశాన్య భారతంలో సందర్శనీయ విశేషాలు ఎన్నో ఉన్నాయని, అందుకు రెండుమూడు నెలలు కూడా సరిపోకపోవచ్చునని అభివర్ణించారు.

అటుపైన 'ఎన్ఎన్ఎస్' బృందంతో మాట్లాడుతూ- ఈ యూనిట్ తమ ప్రాంతంలో చేపట్టిన కార్యకలాపాల్లో విస్తృత గుర్తింపు లభించినది ఏదని ప్రధానమంత్రి వాకబు చేశారు. దీనిపై జార్ఖండ్కు ప్రాతినిధ్యం వహిస్తున్న ఒకరు బదులిస్తూ- వెదురు వస్తువుల తయారీలో పేరొందిన దుమ్కాలోని మహిరి సమాజానికి చేయూతనివ్వడం తనకెంతో సంతృప్తినిచ్చిందని తెలిపారు. కొన్ని సీజన్లలో మాత్రమే ఉత్పత్తులు అమ్ముడు కావడం ఆ సమాజం ఎదుర్కొంటున్న ప్రధాన సవాలుగా ఉందని వివరించారు. ఈ సమస్య పరిష్కారం దిశగా తమ యూనిట్ అటువంటి కళాకారులను గుర్తించి, అగరుబత్తి తయారీ కర్మాగారాలతో అనుసంధానించిందని తెలిపారు. అనంతరం ప్రధానమంత్రి త్రిపుర రాజధాని అగర్తల అడవులలో లభించే అగరు కలప ప్రత్యేక, ఆహ్లాదకర సుగంధానికి ప్రసిద్ధి చెందినదని గుర్తుచేశారు. ఈ చెట్ల నుంచి సేకరించే నూనె అత్యంత విలువైనదేగాక ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన వాటిలో ఒకటని పేర్కొన్నారు. అరుదైన అగరు సుగంధమే ఆ కలపతో అగరుబత్తి తయారీ సంప్రదాయానికి దారితీసిందని ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంగా 'జిఇఎం' (ప్రభుత్వ ఈ-మార్కెట్‌ప్లేస్) పోర్టల్ గురించి ప్రధానమంత్రి ప్రస్తావించారు. స్థానిక చేతివృత్తులవారు, తయారీదారులు తమ ఉత్పత్తులను ఈ పోర్టల్‌లో నమోదు చేసుకునేలా విద్యావంతులైన యువత వారికి తోడ్పాటునివ్వాలని ఆయన సూచించారు. ఆయా ఉత్పత్తులు, ధరల జాబితా ఇవ్వడం ద్వారా ప్రభుత్వం వాటికి ఆర్డర్లు ఇచ్చే వీలుంటుందని, దీంతో లావాదేవీలు వేగం పెరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. గ్రామాల్లోని స్వయం సహాయ బృందాల (ఎస్‌హెచ్‌జి) నుంచి 3 కోట్ల మంది మహిళలను "లక్షాధికారి సోదరీమణులు"గా రూపుదిద్దాలనే తన దార్శనికతను ఆయన ఈ సందర్భంగా పంచుకున్నారు. ఈ మేరకు "లక్షాధికారి సోదరీమణుల" సంఖ్య ఇప్పటికే 1.3 కోట్లకు చేరిందని వెల్లడించారు. ఈ నేపథ్యంలో బృందంలోని ఒకరు మాట్లాడుతూ- తన తల్లి కుట్టుపని నేర్చుకుందని, నవరాత్రి సమయంలో ధరించే సంప్రదాయ 'చనియా'లు తయారు చేస్తుందని తెలిపారు. ఇవి నేడు విదేశాలకూ ఎగుమతి అవుతున్నాయని ఆయన అన్నారు. దీన్నొక స్ఫూర్తిదాయక ఉదాహరణగా పేర్కొంటూ "లక్షాధికారి సోదరీమణి" కార్యక్రమం వికసిత భారత్ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తుందని దృఢ విశ్వాసం వ్యక్తం చేశారు.

నేపాల్కు ప్రాతినిధ్యం వహిస్తున్న ఒక మహిళ మాట్లాడుతూ- భారత్‌ను సందర్శించి, ప్రధానితో సమావేశం కావడం తనకెంతో ఉత్సాహమిచ్చిందని చెప్పడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. తననెంతో ఆదరించి ఆతిథ్యమివ్వడంపై ఆమె ప్రధానమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. మారిషస్ నుంచి వచ్చిన మరొకరు మాట్లాడుతూ- తాము అక్కడి నుంచి బయలుదేరే ముందు భారత హైకమిషనర్ తమను కలిశారని గుర్తుచేశారు. ఈ సందర్భంగా భారత్‌ను "రెండో ఇల్లు"గా భావించి సందర్శించాల్సిందిగా సూచించారని తెలిపారు. అయితే, భారత్ వారి 'రెండో నివాసం" మాత్రమే కాదని, వారి పూర్వీకుల "తొలి నివాసం" కూడా అని ప్రధానమంత్రి స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో కేంద్ర రక్షణ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్, యువజన వ్యవహారాలు-క్రీడలు; కార్మిక-ఉపాధి శాఖల మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

జగన్ వేధింపులతో పారిశ్రామిక వేత్తలు బేజారు - నారా లోకేష్

-అందరిలో విశ్వాసం నింపేందుకు చంద్రబాబు కృషి
-సుస్థిర ప్రభుత్వం వల్లే మహారాష్ట్రకు పెట్టుబడులు
-ఎపికి కూడా ఊహించని కంపెనీలు వస్తాయి
-జగన్ పై తల్లికి, చెల్లికే నమ్మకం లేదు
-రెడ్ బుక్ విచారణ కొనసాగుతుంది..
-విశాఖలో మంత్రి నారా లోకేష్

విశాఖపట్నం, జనవరి 27: యువగళం పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటానని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. సాక్షి పత్రికపై పరువు నష్టం కేసులో విశాఖ 12వ అదనపు జిల్లా న్యాయస్థానంలో క్రాస్ ఎగ్జామినేషన్ కు మంత్రి

హాజరయ్యారు. వ్యక్తిగత కారణాలతో సాక్షి తరపు న్యాయవాది కోర్టుకు హాజరుకాకపోవడంతో విచారణ ఫిబ్రవరి 28కి వాయిదా పడింది. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. నేను మంత్రిగా ఉన్న సమయంలో చిరుతిళ్లకు రూ.25లక్షలు ఖర్చుపెట్టా రని దుష్ప్రచారం చేశారు. నేను లీగల్ నోటీసులు ఇవ్వడం జరిగింది. ఆధారాలు లేకుండా వార్త ప్రచురించారని, నా పరువుకు భంగం కలిగిందని, క్షమాపణలు చెప్పాలని, పత్రికలో వివరణ ఇవ్వాలని నేను డిమాండ్ చేశాను. ద పీక్ పత్రిక క్షమాపణ చెబుతూ రీజాయిండర్ కూడా ఇచ్చారు. సాక్షి పత్రిక మాత్రం పదేపదే అబద్దాలు చెబుతూ దానిని నిజం చేయాలని చూస్తోంది. అందుకే ఐదేళ్ళుగా న్యాయ పోరాటం చేస్తున్నాను. ఎన్నిసార్లైనా నేను కోర్టుకు వస్తా. మంత్రి హోదాలో వచ్చిన నేను పార్టీ ఆఫీసులో బస్సులో నిద్రించి, నా సొంత డబ్బునే ఖర్చుచేస్తున్నాను. ఒక్క వాటర్ బాటిల్ కూడా ప్రభుత్వం నుంచి తీసుకోవడం లేదు. ప్రభుత్వంపై ఆధారపడకూడదని నా తల్లి నేర్పించారు. ఈ కేసును లాజికల్ ఎండ్ కు తీసుకెళ్తాను. ఎన్నిసార్లు వాయిదా వేసినా వస్తాను. ఎందుకంటే నేను తప్పుచేయలేదు. ఆలస్యమైనా నిజం గెలుస్తుందని నేను బలంగా నమ్ముతున్నాను.

యువగళం పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకుంటా

నేను స్టాన్ ఫోర్డ్ లో ఎంబీయే చేశా. వై స్టాన్ ఫోర్డ్ ఎంబీయే అనే ప్రశ్న ఉంటుంది. ప్రైవేటు రంగం నుంచి ఏదో ఒక సమయంలో రాజకీయాల్లోకి వస్తాను, అందుకే స్టాన్ ఫోర్డ్ ఎంబీయే ప్రిఫర్ చేస్తున్నాని చెప్పాను. తర్వాత నాకు అర్థం అయింది ఏంటంటే స్టాన్ ఫోర్డ్ ఎంబీయే బిజినెస్ కు మంచిదని, పాదయాత్ర రాజకీయం కోసం. రాజకీయాల్లో ఎంబీయే పాదయాత్ర. ప్రజలకు దగ్గరంగా ఉంటాం. ప్రజాసమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తున్నాం. యువగళం పాదయాత్రలో ఒక్కో హామీని నిలబెట్టుకుంటున్నాం. ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకుంటాం. యువగళం పాదయాత్ర తర్వాత నిరంతరం ప్రజల్లో ఉండాలనేది నా కోరిక. అందుకే ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నా. వారి సమస్యలు పరిష్కరిస్తున్నాం.

చట్టాన్ని ఉల్లంఘించిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు

తల్లి, చెల్లిపైనే జగన్ రెడ్డికి నమ్మకం లేదు. ఇక పార్టీలో ఉన్న నాయకులకు ఏం నమ్మకం ఉంటుంది.. డబ్బుల కోసం పార్టీనే అమ్మేస్తారు. అది నిజం అవుతోంది. వైసీపీలో ఒక్కొక్కరు రాజీనామా చేస్తున్నారు.

చట్టాన్ని ఉల్లంఘించిన నేతలు, అధికారులను వదిలిపెట్టేది లేదు. దర్యాప్తు జరుగుతోంది. జరగనివ్వండి, త్వరలోనే అన్ని బయటకు వస్తాయని భావిస్తున్నా. కాకినాడ పోర్టును అడ్డగోలుగా, తుపాకీ పెట్టి లాక్కున్నారు.

రూపాయిని ఆరుపైసలు పెట్టి విజయసాయిరెడ్డి కొట్టేశారు. కేసు పెట్టడం జరిగింది. ఈడీ కూడా విచారిస్తోంది. విశాఖలో భూకబ్జాలపైనా చర్యలు తీసుకుంటాం. గత ప్రభుత్వ అక్రమాలపై ఒకేసారి దర్యాప్తు చేస్తే లా అండ్ ఆర్డర్ కు ఇక పోలీసులు ఉండరు. గాలి కూడా అమ్మేశారు. విచారణ పకడ్బందీగా చేయాల్సి ఉంది. ఒక్కొక్కటిగా చేస్తున్నాం. ఇది కక్షసాధింపు కాదు.

ఎన్డీయే ప్రభుత్వం 7 నెలల్లో రూ.6.33 లక్షల కోట్ల పెట్టుబడులు, 4.10 లక్షల ఉద్యోగాలు

అమర్ నాథ్ రెడ్డి మంత్రిగా ఉన్నప్పుడు దావోస్ నుంచి ఎన్ని పెట్టుబడులు తీసుకువచ్చారో చెప్పాలి. ఎన్డీయే ప్రభుత్వం 7 నెలల్లో రూ.6,33,568 కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చింది.

4,10,128 మందికి ఉద్యోగాలు వస్తాయి. బాబు గారు 1997 నుంచి దావోస్ కు వెళ్తున్నారు. దావోస్ లో ఎప్పుడూ ఒప్పందాలు చేసుకోరు. చర్చిస్తాం. వారి ఆసక్తిని బట్టి ఒప్పందాలు చేసుకుంటాం. ఆర్సెలర్ మిట్టల్ తో మేం ఒప్పందం చేసుకోలేదు. ఎంవోయూ ఎందుకు.. డైరెక్ట్ గా వర్క్ లోకి వెళ్లామని వారు చెప్పారు. దీనికి మమ్మల్ని తప్పుబడతారా? వారిని అన్ని అనుమతులు ఇచ్చాం. భూమి కేటాయింపులు చేస్తాం. 6,7 నెలల్లో పనులు ప్రారంభించే లక్ష్యంతో పనిచేస్తాం. ఇవన్నీ వైసీపీ హయాంలోనే వస్తే ఎందుకు శంకుస్థాపనలు చేయలేదు? మైఎస్ వల్లే కియా మోటార్స్ వచ్చిందని వైసీపీ నేతలు దుష్ప్రచారం చేశారు. టీసీఎస్ క్రెడిట్ తీసుకునేందుకు కూడా ప్రయత్నించారు. నేను వెళ్లి మాట్లాడి టీసీఎస్ తీసుకువచ్చా.

స్థిరమైన ప్రభుత్వం వల్లే పెట్టుబడులు వస్తాయి

మహారాష్ట్రలో స్థిరమైన ప్రభుత్వం ఉండడం వల్ల వారికి పెట్టుబడులు వస్తున్నాయి. స్థిరమైన ప్రభుత్వం వల్ల పారిశ్రామికవేత్తల్లో ఆత్మవిశ్వాసం నెలకొంటుంది. గతంలో దావోస్ లో జగన్ రెడ్డిని కలిసేందుకు ఓ పారిశ్రామికవేత్త ప్రయత్నిస్తే కలవబోమని చెప్పారని, టీడీపీ హయాంలో పెట్టుబడులు పెట్టడమే కారణమని సదరు వ్యక్తి చెప్పారు. అది వరల్డ్ రినోంట్ కంపెనీ. కనీసం వారి సమస్యలు పరిష్కరించేందుకు కూడా జగన్ రెడ్డి కాని, పరిశ్రమల మంత్రి కానీ కలవలేదు. నేను మంత్రి అయిన తర్వాత మొట్టమొదటి సారి ఐటీ కంపెనీలతో సమావేశం పెట్టాను. ప్రజలు కూడా ఆలోచించాలి. గుజరాత్ లో ఐదుసార్లు ఒకే ప్రభుత్వం ఉండటం వల్ల, మహారాష్ట్రలో కూడా అదే ప్రభుత్వం రావడం వల్ల పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారు. 2014 నుంచి 2019వరకు స్పీడ్ గా వెళ్లాం.

తర్వాత బ్రేక్ పడింది. పీపీయేలను రద్దు చేశారు. ఒక రాజధాని కాదు.. మూడు రాజధానులని గేమ్ ఆడారు. దీనివల్ల ఏపీ ప్రజలు నష్టపోయారు. ప్రజలందరూ దీనిని గమనించాలి. మోడీగారు కానీ, సీఎం గానీ, నేను కానీ మళ్లీ ఎన్డీయే ప్రభుత్వం గెలవాల్సిన అవసరం ఉందని చెబుతున్నాం. జగన్ రెడ్డి మళ్లీ రాడని గ్యారంటీ అడుగుతున్నారు. అమర్ రాజా బ్యాటరీని ఎంతగా ఇబ్బంది పెట్టారో మనం చూశాం. ఏపీలోనే హయ్యస్ట్ టాక్స్ పేయర్ అమర్ రాజా. జగన్ రెడ్డి, అమర్ నాథ్ రెడ్డి వేధించారు. అమర్ రాజా బ్యాటరీ వల్ల ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలగలేదు. వారి అన్ని జాగ్రత్తలు తీసుకుంటారు. అలాంటి వారిని ఇబ్బందిపెట్టారు. ఇంకెవరొస్తారు.

ఆర్కే రోజాకు దావోస్ కు, జ్యూరిచ్ కు తేడా తెలియదు

ఒక్కో పారిశ్రామికవేత్తను ఒప్పించడానికి కష్టపడాల్సి వస్తోంది. కాగ్నిజెంట్ ను వారి పెవిలియన్ కు వెళ్లి కలిశాను. మన పిల్లల కోసం వెళ్లాను. త్వరలోనే విశాఖ, ఉత్తరాంధ్రకు మంచి న్యూస్ వస్తుంది. ఆర్కే రోజాకు దావోస్ కు, జ్యూరిచ్ కు తేడా తెలియదు. జ్యూరిచ్ లో తెలుగువారితో సమావేశమయినప్పుడు ఓ వ్యక్తి అడిగిన ప్రశ్నకు సమాధానంగా రెడ్ బుక్ గురించి మాట్లాడాను. దావోస్ లో మాట్లాడలేదు. రెడ్ బుక్ గురించి ఎందుకు వారికంత భయం.

టీసీఎస్ 90 రోజుల్లో వస్తుంది

విశాఖలో టీసీఎస్ కు కావాల్సిన మౌలిక సౌకర్యాలు కల్పించడం జరిగింది.

రాయితీలు కూడా త్వరలోనే విడుదల చేస్తాం. త్వరలోనే భూములు కూడా కేటాయిస్తాం.

సమస్యలు ఏమైనా వాట్సాప్ ద్వారా పరిష్కరిస్తా. 90 రోజుల్లో టీసీఎస్ వస్తుంది. టెంపరరీగా ప్రారంభిస్తారు. బిల్డింగ్ కట్టేందుకు 2,3 ఏళ్లు పడుతుంది.

5 ఏళ్లలో విశాఖలో 5లక్షల మందికి ఐటీ ఉద్యోగాలు కల్పిస్తాం. 2014 నుంచి 19 వరకు ఎందుకోగానీ ఒక రెసిస్టెన్సీ ఉంది. ఇప్పుడు చాలా పాజిటివ్ గా ఉన్నారు. ఐటీ రంగంలో ఇప్పుడు నూతన ఆవిష్కరణలు వస్తున్నాయి. డీప్ టెక్నాలజీ, బిగ్ డేటా, ఏఐ వచ్చాయి. వీటిని అందిపుచ్చుకోవాలని భావిస్తున్నాం. ఇందులో భాగంగానే డేటా సిటీ గురించి చర్చించాం. ఇన్ఫోసిస్ వాళ్లు క్యాంపస్ వెతుకుతున్నారు. విప్రో వాళ్లు విస్తరణకు చూస్తున్నారు. టాప్ 100 కంపెనీలతో మేం మాట్లాడుతున్నాం. జీసీసీ(గ్లోబల్ కేపబిలిటీ సెంటర్) ఏర్పాటుకు కూడా కృషిచేస్తున్నాం. మొదటి 500 కంపెనీలకు దేశంలో ఎవరూ ఇవ్వని విధంగా అతి తక్కువ ధరకు భూములు ఇస్తామని దావోస్ లో హామీ ఇచ్చాను. గతంలో హెచ్ సీఎల్ కు కూడా ఇదే విధంగా ఇచ్చాం. ఇప్పుడు విస్తరణ దిశగా వెళ్తున్నారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా స్టార్టప్ లకు సహకారం అందిస్తాం. పాయకరావుపేట-తుని ఎయిర్ పోర్ట్ పై కేంద్ర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడుతో మాట్లాడాల్సి ఉంది.

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ జరగనివ్వబోమనే హామీకి కట్టుబడి ఉన్నాం

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ జరగనివ్వబోమనే హామీకి కట్టుబడి ఉన్నాం. ఎన్డీయే ప్రభుత్వం, ప్రజల దయ వల్ల మేం మాట్లాడగలుగుతున్నాం. దేశంలో అనేక ఉక్కు పరిశ్రమలు ప్రైవేటీకరణ జరుగుతుంటే విశాఖ ఉక్కును కాపాడుకోగలిగాం. ప్రజలిచ్చిన తీర్పు వల్లే ఇది సాధ్యమైంది. 7 నెలల్లో స్టెబిలిటీ కోసం రూ.1600 కోట్లు ఖర్చు పెట్టాం. ఇప్పుడు కేంద్రం నుంచి రూ.11వేల కోట్ల నిధులు తీసుకువచ్చాం. ఏపీ నుంచి రూ.2,500 కోట్లు ఇస్తున్నాం. గతంలో వాజ్ పేయి గారు రూ.1300 కోట్లు ఇచ్చారు.

దేశం కోసం మనం తిరిగి ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఇదంతా ఈక్విటీ రూపంలో వస్తోంది. కష్టపడి దేశానికి తిరిగి చెల్లిద్దామని కోరుతున్నాం. కేపిటల్ మైన్స్ అర్థంలేని వాదన. కేపిటల్ మైన్స్ లేకుండానే ఎమ్ఎన్ డీసీతో టై అప్ అయి ఆర్సెలర్ మిట్టల్ పెట్టుబడులు పెడుతోంది కదా. కొంతమంది నీ ఈవోల వల్ల ఇబ్బందులు వచ్చాయి. పకడ్బందీగా చేయాల్సిన అవసరం ఉ

14 నెలల ప్రజాపాలనలో అన్నిఅబద్ధాలే : కెటిఆర్ ఆగ్రహం

-ఆ ఘనత కేసీఆర్‌కే దక్కుతుంది!
-ప్రపంచ స్థాయిలో పోటీ పడుతున్న గురుకుల విద్యార్థులు
-కేసీఆర్ హయాంలో వెయ్యికి పైగా గురుకుల పాఠశాలల ఏర్పాటు
-దూప్లికేటు గాంధీలకు బుద్ధి రావాలి
-అబద్ధాలు చెబుతున్నసీఎం రేవంత్ రెడ్డి
-మా ప్రభుత్వంలో 6.5 లక్షల కొత్త రేషన్ కార్డులు ఇచ్చాం..
-బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, జనవరి 27:రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం చారిత్రాత్మకమని ప్రభుత్వం చెప్పుకోవడం సిగ్గుచేటని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బహిరంగ సభల్లో సీఎం రేవంత్ రెడ్డి వచ్చి అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో రేషన్ కార్డులు ఇవ్వలేదని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని చెప్పారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్వీ క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, ఆహా నా పెళ్లంట సినిమాలో కోట శ్రీనివాస్ రావు క్యారెక్టర్ పిసినారిగా ఉంటుంది. చికెన్ పెడుతా అని ఇంటికి కొందరిని పిలుస్తాడు. ఇక ప్లేట్‌లో అన్నం, చట్నీ వేసి.. ముందట కోడిని వేలాడదీస్తాడు.. ఇదే చికెన్ అని ఊరిస్తాడు. ఇవాళ రేవంత్ రెడ్డి ప్రభుత్వ తీరు అలాగే ఉంది. ఆరునూరైనా సరే.. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేసి తీరుతాం, చేసి చూపెడుతా అని గంభీరమైన డైలాగులు కొట్టారు. ఇది చేస్తాం.. అది చేస్తాం.. పొడిచెస్తాం అని 420 హామీలిచ్చి అధికారంలోకి వచ్చారు. ఇవాళ 14వ నెల ఇందుకు నిరసనగా జనవరి 30న గాంధీ విగ్రహానికి వినతి పత్రాలు ఇస్తామని అన్నారు. దూప్లికేట్ గాంధీలకు బుద్ధి వచ్చేలా చేయాలని ఆ మహాత్ముడిని కోరుతామన్నారు.

ఆ ఘనత కెసిఆర్ దే?..

రాష్ట్రంలోని గురుకుల విద్యార్థులు ప్రపంచ స్థాయిలో పోటీ పడుతున్నారంటే.. ఆ ఘనత మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని కేటీఆర్ అన్నారు. పదేళ్లలో కేసీఆర్ నాయకత్వంలో అటు సంక్షేమం, ఇటు అభివృద్ధి రెండు సమాంతరంగా ముందుకు పోయిందన్నారు. పరిశ్రమలు, పర్యావరణం, ఐటీ, వ్యవసాయ రంగంలో దేశానికి దిక్సూచిగా నిలిచామని చెప్పారు. విద్యా రంగంలో కేసీఆర్ ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని గుర్తు చేశారు. వెయ్యికి పైగా గురుకులాలను స్థాపించారని, కేసీఆర్ నాయకత్వంలో బహుశా దేశంలో ఏ రాష్ట్రంలో జరగలేదంటే అది అతిశయోక్తి కానే కాదు అని కేటీఆర్ తెలిపారు.

వెయ్యికి పైగా గురుకుల పాఠశాలలు ప్రారంభం

రాష్ట్రంలో వెయ్యికి పైగా గురుకుల విద్యాసంస్థలు ఏర్పాటు చేశామని కేటీఆర్ అన్నారు. అణగారిన వర్గాలు దళితులు, గిరజనులు, బలహీనవర్గాల పిల్లలకు సకల సౌకర్యాలు కల్పించి ప్రపంచంతో పోటీపడే విధంగా ఏర్పాటు చేశామని చెప్పారు. ఆ ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. 60 డిగ్రీ గురుకుల కాలేజీలు, 146 ఉన్న ఇంటర్ రెసిడెన్షియల్ స్కూళ్లను 592కు తీసుకుపోయామని చెప్పారు. మొత్తంగా 294 గురుకులాల నుంచి 1022 చేసుకున్నామన్నారు. మెడికల్ కాలేజీలు కేవలం ఐదు ఉంటే కేసీఆర్ నాయకత్వంలో జిల్లాకు ఒకటి చొప్పున 33 ఏర్పాటు చేసుకున్నామని చెప్పారు.

మెడికల్ కాలేజీలే కాకుండా నర్సింగ్ కాలేజీలను ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. విద్యారంగంలో ఎన్నో విప్లవాత్మకమైన ఆలోచనలు చేశారని, అటవీ, హార్టికల్చర్, వెటర్నరీ, మహిళా యూనివర్సిటీలు స్థాపించామన్నారు. ఆ యూనివర్సిటీలకు తెలంగాణ ప్రముఖుల పేర్లు పెట్టి గౌరవించుకున్నామని కేటీఆర్ పేర్కొన్నారు. రాష్ట్రంలో 26 వేల పైచిలుకు ప్రభుత్వ పాఠశాలలు ఉంటే వాటిని మూడు దశల్లో అభివృద్ధి చేయాలని నిర్ణయించామని చెప్పారు. మన ఊరు - మన బడి, మన బస్తీ - మన బడి అనే కార్యక్రమాలకు రూ. 7400 కోట్లతో శ్రీకారం చుట్టామన్నారు. ఒక దశ పూర్తి చేశామని, ఇంతలోనే ప్రభుత్వం మారిందని కేటీఆర్ గుర్తు చేశారు.

నిరు పేదలకు ఉచితంగా ఇళ్ల స్థలాలు.. మార్గదర్శకాలు విడుదల చేసిన ప్రభుత్వం

అమరావతి,జనవరి 27:బీపీఎల్ కుటుంబాలకే ఉచిత ఇంటిస్థలం కేటాయించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఎపి ప్రభుత్వం నేడు మార్గదర్శకాలు విడుదల చేసింది. ఇళ్ల స్థలాలకు పదేళ్ల కాలపరిమితితో ప్రీహోల్డ్ కల్పించేలా కన్వేయన్స్ డీడ్ ఇవ్వనున్నట్లు పేర్కొంది. జీవితకాలంలో ఒకసారే ఉచిత ఇంటిపట్టా ఇవ్వనున్నట్లు తెలిపింది. పట్టా ఇచ్చిన రెండేళ్లలోగా ఇంటి నిర్మాణం చేపట్టాలని స్పష్టం చేసింది. లబ్ధిదారులకు రాష్ట్రంలో ఎక్కడా ఇంటిస్థలం, సొంతిల్లు ఉండకూడదని, కేంద్ర, రాష్ట్ర గృహనిర్మాణ పథకాల్లో లబ్ధిదారుగా ఉండకూడదని తెలిపింది. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న నిరుపేదలకు మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాలోని పేదలకు రెండు సెంట్లు భూమి ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు..

పాలమూరు ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసిందెవరు.. హరీశ్ రావు

హైదరాబాద్, జనవరి 27:సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీష్ రావు సవాల్ విసిరారు. "మహబూబ్ నగర్ ప్రాజెక్టులను బీఆర్ఎస్ పట్టించుకోలేదని సీఎం రేవంత్ రెడ్డి అబద్ధాలు మాట్లాడుతున్నారని హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇది నిజమో.. కాదో తెలుసుకొనేందుకు తడి బట్టలతో పాలమూరు కురుమూర్తి స్వామి గుడికి పోదాం వస్తావా.. అని ఛాలెంజ్ చేశారు. ఎవరు పాలమూరు ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారో ప్రమాణం చేద్దాం?, నేను రెడీ, నువ్వు వస్తావా రేవంత్ రెడ్డి .. సవాల్ విసిరారు.

రేవంత్ మాటల్లో నిజాయితీ లేదని అన్నారు. మహబూబ్ నగర్ కు అన్యాయం చేసింది తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీలే అని ఆరోపించారు.

పదేళ్ల టీడీపీ పాలనలో, మరో పదేళ్ల కాంగ్రెస్ పాలనలో.. కల్వకుర్తి, నెట్టంపాడు, కోయిల్ సాగర్ ప్రాజెక్టులను పెండింగ్ లో ఉంచి కేవలం 26 వేల ఎకరాలకే సాగునీందించారని గుర్తు చేశారు. కానీ కేసీఆర్ ప్రభుత్వ హయాంలో 6 లక్షల ఎకరాలకు పైగా నీరు ఇచ్చామన్నారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది.. పల్లె ప్రగతి, పట్టణ బంద్ అయ్యిందని అన్నారు. కడంగలో ప్రశ్నించినందుకు రైతులకు బేడీలు వేయించారు మండిపడ్డారు.

నవంబర్ 30 నాడు మహబూబ్ నగర్‌లో రేవంత్ రూ. 2750 కోట్లకు రుణమాఫీ చెక్కు ఇస్తే ఇప్పటివరకు రుణమాఫీ జరగలేదు.. ముఖ్యమంత్రి ఇచ్చిన చెక్కుకి విలువ లేదా.. రేవంత్ ఇచ్చిన చెక్కే బౌన్స్ అయితే సీఎం కుర్చీకి విలువ లేనట్లే అని విమర్శించారు. రేవంత్ రెడ్డి వచ్చినంక దరఖాస్తులే.. దరఖాస్తులు. ఏడాది కిందట ప్రజా పాలన పేరుతో దరఖాస్తులు మొదలుపెట్టారు.. ఆ తర్వాత కులగణన దరఖాస్తులు అన్నారు.. ఇప్పుడు గ్రామసభల్లో కూడా దరఖాస్తులు పెట్టించిండు. ఏది చేసిన అప్లై.. అప్లై.. తప్ప నో రిప్లై అన్నట్లుగా అయిపోయిందంటూ ఆయన అసహనం వ్యక్తం చేశారు.

ఆనాడు కేసీఆర్ హయాంలో ఏ దరఖాస్తులు లేకుండానే సంక్షేమ పథకాలు అమలయ్యాయన్నారు. 11 విడతల్లో రూ. 73 వేల కోట్ల నగదును కేసీఆర్.. రైతు బంధు పథకం కింద అందజేశారన్నారు. 13 లక్షల మందికి రూ.లక్ష చొప్పున కళ్యాణ లక్ష్మీ ఇచ్చామని చెప్పారు. ఏ దరఖాస్తు లేకుండా 57 ఏళ్లకే ఆసరా పెన్షన్ ఇచ్చిన ఘనత కేసీఆర్‌దని గుర్తు చేశారు. ఎంత సేపు ప్రతిపక్షాలను తిట్టుడు.. కేసీఆర్‌ను తిట్టుడు తప్పా రేవంత్ రెడ్డికి పాలన చాత కాదని మండిపడ్డారు.

పదవ తరగతి ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత శాతం పెంచేందుకు పటిష్ట ప్రణాళిక విధానం అమలు

మెదక్, జనవరి 27:(నేటినిజం ప్రతినిధి):జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లాలో పదవ తరగతి ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత శాతం పెంచేందుకు పటిష్ట ప్రణాళిక విధానం అమలు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేసే విధంగా చర్యలు పదవ తరగతి ఇంటర్మీడియట్ చదువుతున్న పిల్లలకు వారి తల్లిదండ్రులకు నమస్కారాలు తెలియజేశారు.× పాఠశాలలు ఇంటర్మీడియట్ కళాశాలలో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం మెదక్ జిల్లాలో పదవ తరగతి ఇంటర్మీడియట్ 100% ఉత్తీర్ణత సాధించే దిశగా ముందుకు పోతున్నామన్నారు ఇందుకుగాను విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రుల సహకరించాలని కోరారు పదవ తరగతి ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థిని విద్యార్థులను తప్పనిసరిగా పరీక్షల సమయంలో పాఠశాలకు కళాశాలకు హాజరయ్యే విధంగా చూడాలన్నారు విద్యార్థిని విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులు గర్వించే విధంగా ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు

ప్రజావాణి కార్యక్రమంలో 82 దరఖాస్తుల సమస్యలు

మెదక్, జనవరి 27:(నేటినిజం ప్రతినిధి):అదనపు కలెక్టర్ నగేష్ సోమవారం ఐడిఓస్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను వ్యక్తిగతంగా తెలుసుకుని, వారి నుండి తీసుకున్న 82 దరఖాస్తుల సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ప్రజల సమస్యల పట్ల సానుకూలంగా స్పందిస్తూ, వారి సమస్యలను పరిశీలించి, పరిష్కార మార్గాలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చిన అన్ని దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేశామని, అట్టి ఫిర్యాదులు త్వరితగతిన పరిష్కారం చూపేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ భుజంగరావు, డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ప్రయోగ పరీక్షలు పటిష్ట ప్రణాళిక ద్వారా నిర్వహించడానికి చర్యలు

మెదక్, జనవరి 27:(నేటినిజం ప్రతినిధి):ఇంటర్ ప్రయోగ పరీక్షలు పటిష్ట ప్రణాళిక ద్వారా నిర్వహించడానికి చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నందు అదనపు కలెక్టర్ నగేష్,ఇంటర్మీడియట్, అధికారి మాధవి, డిఆర్ఓ శ్రీనివాసరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య , సంబంధిత అధికారులు తో కలిసి జనరల్ , ఒకేషనల్ విద్యార్థులకు ప్రయోగ పరీక్షలు నిర్వహించడంపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోనిఇంటర్మీడియేట్ బోర్డు ఆదేశాల మేరకు 2024-25 విద్యా సంవత్సరమునకు గాను ఫిబ్రవరి 3 నుండి జిల్లాలో ఇంటర్ ప్రయోగ పరీక్షలు ప్రారంభించబడుతాయని, నాలుగు విడుతల్లో జరిగే పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.జిల్లా వ్యాప్తంగా 6,660 మంది ప్రథమ సం, 6418 మంది ద్వితీయ సం. విద్యార్థులుమొత్తం 12484 మంది ప్రయోగ పరీక్షకు హాజరు కానున్నారు.

సూతపురాణం శతవసంతాల వేడుక
కవిరాజు త్రిపురనేని
జాతీయ పురస్కార సభ



29 జనవరి, 2025 బుధవారం, ఉదయం 10 గం లకు
వేదిక: జే కే సి కళాశాల ఆడిటోరియం, గుంటూరు

సభాధ్యక్షులు : శ్రీ గద్దె మంగయ్య,
గౌరవ అధ్యక్షులు, కవిరాజు త్రిపురనేని సాహితీ సమితి.
స్వాగతం: శ్రీ బైరవనేని నరేష్,
పూర్వాధ్యక్షులు, కవిరాజు త్రిపురనేని సాహితీ సమితి.

పురస్కారగ్రహీతలు
డా. దేవరాజు మహారాజు
సుప్రసిద్ధ సాహితీవేత్త, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత
శ్రీ కొత్తపల్లి రవిబాబు
ప్రధాన సంపాదకులు, ప్రజాసాహితి

పురస్కారప్రదాతలు:
శ్రీ ఆలోకం పెద్దబ్బయ్య, అధ్యక్షులు, కవిరాజు త్రిపురనేని సాహితీ సమితి.
శ్రీ జొన్నలగడ్డ రామారావు, పూర్వాధ్యక్షులు, కవిరాజు త్రిపురనేని సాహితీ సమితి.
శ్రీ రావెల సాంబశివరావు, ఉపాధ్యక్షులు, కవిరాజు త్రిపురనేని సాహితీ సమితి.
శ్రీ పల్లూరు తాండవకృష్ణ, కార్యదర్శి, కవిరాజు త్రిపురనేని సాహితీ సమితి.

పిబి రమణ బృందంచే కవిరాజు గీతాలాపన
సభానంతరం డా.బిట్టినేని లక్ష్మీనారాయణ దర్శకత్వం వహించిన
కవిరాజు విజయం, సాహితీ పద్యరూపక టెలి ఫిలిం ప్రదర్శన

సభానంతరం విందు
కవిరాజు త్రిపురనేని రామస్వామి సాహితీ సమితి.
గుంటూరు

గణతంత్ర దినోత్సవం సందర్భంగా మహాకుంభనగర్ లో సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ డిజిటల్ ప్రదర్శనకు సందర్శకుల తాకిడి

న్యూఢిల్లీ, జనవరి 27:గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రయాగరాజ్‌లోని మహాకుంభనగర్‌లో సమాచార - ప్రసార మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన డిజిటల్ ప్రదర్శనకు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. ఈ ప్రదర్శన అవగాహన కల్పించేదిగా, ప్రయోజనకరమైనదిగా ఉందని భక్తులు, సాధారణ ప్రజలు ఎంతగానో ప్రశంసించారు. డిజిటల్ సెల్ఫీ పాయింట్ వద్ద సెల్ఫీలు తీసుకోవడానికి మహిళలు, పిల్లలు ఆసక్తి కనబరిచారు. సెల్ఫీ పాయింట్ తో పాటు వేదిక వద్ద సముద్ర మథన ప్రతీకాత్మక విగ్రహ ఏర్పాటునూ సందర్శకులు ప్రశంసించి, సెల్ఫీలు తీసుకున్నారు.

మహాకుంభమేళాను సందర్శించే యాత్రికులు, సాధారణ ప్రజల కోసం త్రివేణి రోడ్‌లోని పరేడ్ మైదానంలో ఈ నెల 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు కేంద్ర సమాచార - ప్రసార మంత్రిత్వ శాఖ ఈ డిజిటల్ ప్రదర్శనను ఏర్పాటు చేసింది. గత పదేళ్లలో కేంద్ర ప్రభుత్వం సాధించిన విజయాలు, ప్రజాసంక్షేమ పథకాలు, విధానాలను ఈ ప్రదర్శన ద్వారా ప్రజలకు తెలియజేస్తున్నారు.

సమాచార - ప్రసార మంత్రిత్వ శాఖ ప్రదర్శన శిబిరంలో కేంద్ర వ్యవసాయ - రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ, ప్రచురణల విభాగం ఏర్పాటు చేసిన స్టాళ్లతోపాటు జాతీయ విపత్తు నిర్వహణ అధీకృత సంస్థ, ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకంపై డిజిటల్ ప్రదర్శనలను కూడా సందర్శకులు పెద్దసంఖ్యలో వీక్షించి సమాచారాన్ని తెలుసుకుంటున్నారు.

ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన, డ్రోన్ దీదీ, లాఖ్ పతి దీదీ, వేవ్స్, ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకం, ముద్ర పథకం, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, డిజిటల్ ఇండియా, ప్రధానమంత్రి ఆవాస యోజన, విద్యాంజలి, ఆత్మనిర్భర భారత్, స్కిల్ ఇండియా, ఏక్ భారత్ శ్రేష్ఠ్ భారత్, ప్రధానమంత్రి ఉజ్వల యోజన, హర్ ఘర్ జల యోజన, ప్రధానమంత్రి కౌశల వికాస్ మిషన్, స్వచ్ఛ భారత్ మిషన్, ప్రధానమంత్రి స్వనిధి యోజన, మూడు కొత్త నేర న్యాయ చట్టాలు, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి, మహిళా సాధికారతకు సంబంధించి వివిధ ఇతర పథకాల గురించి సమాచారాన్ని సాధారణ ప్రజలు తెలుసుకుంటుండడం గమనార్హం.

కార్డియాక్ సర్జన్ డాక్టర్ కె.ఎం. చెరియన్ మృతికి ప్రధానమంత్రి సంతాపం

న్యూఢిల్లీ, జనవరి 27:ప్రముఖ కార్డియాక్ సర్జన్ డాక్టర్ కె.ఎం. చెరియన్ మృతికి ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు సంతాపం తెలిపారు.

ప్రధానమంత్రి కార్యాలయం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఒక సందేశాన్ని పొందుపరుస్తూ ఇలా పేర్కొంది:

"మన దేశంలో గుండెకు సంబంధించిన అత్యంత ప్రముఖ శస్త్ర వైద్యుల్లో ఒకరైన డాక్టర్ కె.ఎం. చెరియన్ మనను వీడి వెళ్లారని తెలిసి బాధ పడ్డాను. హృదయవ్యాధి చికిత్స రంగానికి ఆయన అందించిన సేవ ఎప్పటికీ మహత్తరమైందే. ఆయన ఎంతో మంది ప్రాణాలను రక్షించడం ఒక్కటే కాకుండా, రాబోయే కాలంలో వైద్యులుగా ఎదిగే అవకాశం ఉన్న ఎంతో మందికి గురువుగా కూడా మెలిగారు. టెక్నాలజీ, నవకల్పన.. వీటికి ఆయన ఇచ్చిన ప్రాధాన్యం సదా గుర్తు పెట్టుకోదగ్గది. ఆయన కుటుంబానికీ, ఆయన మిత్రులకు ఈ దు:ఖ ఘడియలో మన:స్థైర్యాన్ని వ్వాల్సిందిగ దైవాన్ని ప్రార్థిస్తున్నాను:

సాంస్కృతిక వారసత్వాన్ని, సైన్య శక్తిని చాటిన పరేడ్ అద్భుతం: ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, జనవరి 27:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 'గణతంత్ర దినోత్సవం 2025' దృశ్యాల్ని పంచుకొంటూ, ఈ ఉత్సవం భారత్‌లో ఏకత్వంలో భిన్నత్వం ఎంతటి జవసత్వాలతో కళకళలాడుతోందీ కళ్లకు కట్టిందని అభివర్ణించారు. వైభవోపేతంగా సాగిన పరేడ్ మన సాంస్కృతిక వారసత్వాన్ని, సైన్య శక్తిని చాటిచెప్పిందని ఆయన అన్నారు.

సామాజిక మాధ్యమం ఎక్స్‌లో శ్రీ మోదీ కొన్ని సందేశాలను పొందుపరుస్తూ ఇలా పేర్కొన్నారు:

భారత్‌లో ఏకత్వంలో భిన్నత్వం ఎలా తొణికిసలాడుతోందో. ఈ భవ్య పరేడ్ మన సాంస్కృతిక వారసత్వాన్ని, సైన్య శక్తిని కళ్లెదుట నిలిపింది. చైతన్యం పొంగిపొర్లుతున్న శకటాలు మన రాష్ట్రాల ఘనమైన సంప్రదాయాలను చాటిచెప్పాయి."

ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్

నిజామాబాద్, జనవరి 27:నిజామాబాద్ నగర పాలక సంస్థ ప్రత్యేక అధికారిగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సోమవారం బాధ్యతలు స్వీకరించారు.

పాలకవర్గం పదవీ కాలం పూర్తి కావడంతో కలెక్టర్ ను ప్రత్యేక అధికారిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు కలెక్టర్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఇతర అధికారులు కలెక్టర్ కు పుష్పగుచ్చాలు అందించి అభినందనలు తెలియజేశారు.

సంగారెడ్డి జిల్లాలో గోనె సంచిలో శవం..

సంగారెడ్డి, జనవరి 27:సంగారెడ్డి జిల్లాలో గోనె సంచిలో శవం లభ్యమైంది. జిల్లాలోని సీడ్ ఫ్యాక్టరీలో ఇన్‌చార్జిగా పనిచేస్తున్న నారాయణ అనే వ్యక్తిని గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసి గోనె సంచిలో మూటగట్టి హత్నూర మండలంలోని రెడ్డి ఖానాపూర్ శివారులో పడవేశారు. అయితే, కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలం మల్లుపల్లి గ్రామానికి చెందిన నారాయణ గత కొన్నాళ్ల కిందట సంగారెడ్డికి వలసొచ్చి సీడ్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్నట్లు సమాచారం.

డోర్పట్ల గ్రామ శివారులోని డంపింగ్ యార్డ్ వద్ద విపరీతంగా దుర్వాసన వస్తుండటంతో డెడ్ బాడీని గమనించిన బాటసారులు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. అక్కడకు చేరుకున్న పోలీసులు చనిపోయింది నారాయణగా గుర్తించారు.

కాగా, మృతుని భార్య మూడు రోజుల కిందట హత్నూర పీఎస్‌లో తన భర్త కనిపించడం లేదని కేసు పెట్టినట్లు తెలిసింది. అసలు నారాయణను ఎవరు.. ఎందుకు హత్య చేశారన్న విషయం మిస్టరీగా మిగిలింది. కాగా, ఈ మర్డర్‌కు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న డాక్టర్లు

వరంగల్, జనవరి 27:గూడూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో పేషంట్ కేర్ వైద్యులుగా మారి క్రిమిసంహారక మందు సేవించి వచ్చిన రోగికి వైద్యం చేసిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. గూడూరు మండలంలోని మచ్చర్ల గ్రామానికి చెందిన తుర్రెమ్ సునీల్ కుటుంబ కలహాలతో పురుగుల మందు సేవించడంతో ఇది గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురావడం జరిగింది.

ఆసుపత్రికి చేరుకోగానే డ్యూటీలో ఉండాల్సిన డాక్టర్ డ్యూటీలో లేకపోవడంతో పేషెంట్ కేర్ నర్సులిద్దు కలిసి వైద్యం చేసిన ఘటన చోటుచేసుకుంది. ప్రాణాలు కాపాడమని ఆసుపత్రికి వస్తే ? ఆసుపత్రిలో విధుల్లో ఉండవలసిన డాక్టర్? నర్సంపేట నుండి అప్ అండ్ డౌన్ చేస్తూ రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని.. వైద్యులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని రోగి బంధువులు డిమాండ్ చేశారు.

అప్పు పుట్టని స్థితికి ఎపిని తెచ్చిన ఘనాపాటి జగన్ - సిఎం చంద్రబాబు

అమరావతి,జనవరి 27: వైసీపీ హయాంలో జరిగిన ఆర్థిక విధ్వంసంతో రాష్ట్రం అనారోగ్యమైందని సీఎం చంద్రబాబు అన్నారు. నీతి అయోగ్ నివేదిక సంధర్భంగా తాడేపల్లిలోని సచివాలయంలో మాట్లాడుతూ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మీడియా ముందుంచారు. ఐదేళ్ల పాలనతో రాష్ట్రం నేడు ఎంతగానో కోల్పోయిందని సీఎం అన్నారు. నీతి అయోగ్ నివేదికలో రాష్ట్రానికి 17వ ర్యాంక్ వచ్చినట్లు సీఎం తెలిపారు. ఫిజికల్ హెల్త్ ఇండెక్స్ లో ఏపీ చివరి స్థానంలో ఉందని, వృద్ధి రేటు దారుణ పరిస్థితికి చేరిందన్నారు. నీతి అయోగ్ నివేదికలో ఏపీ పరిస్థితి మరింతగా దిగజారిందన్నారు. ఏపీలో వైసీపీ పాలన ఆర్థిక కష్టాలు మిగిల్చిందని, మొత్తం డబ్బులను ఏం చేశారో అర్థం కావడం లేదన్నారు. అన్ని ఆస్తులను తాకట్టు పెట్టారని, చివరకు ఎమ్మార్వో ఆఫీసులను కూడ తాకట్టు పెట్టినట్లు సీఎం అన్నారు. ఎపికి కనీసం అప్పు పుట్టని స్థితికి తీసుకొచ్చిన ఘనుడు జగన్ అంటూ మండిపడ్డారు..

శరీరానికి ఆరోగ్యం ఎలా అవసరమో, అలాగే ఒక రాష్ట్రానికి ఆర్థిక పరిస్థితి మెరుగు అవసరమన్నారు. రాష్ట్రం నాశనమైందని చెప్పేందుకు నీతి అయోగ్ రిపోర్ట్ నిదర్శనమని చంద్రబాబు అన్నారు. రాష్ట్రానికి గల సమస్యలు చాలానే ఉన్నాయని, వాటిని పరిష్కరించకుండ గత ప్రభుత్వం ఏం చేసిందో అర్థం కావడం లేదన్నారు. ఏదైనా రాష్ట్రం ఎలా ఉందో తెలుసుకొనేందుకు, ఆర్థిక పరిస్థితిని బట్టి చెప్పవచ్చన్నారు. రాష్ట్రం బాగుపడాలంటే సంపద సృష్టించాల్సిన అవసరం ఉందని, అలాగే ఓ వైపు జీతాలు చెల్లిస్తూ అభివృద్ధి పథంలో నడిపించాల్సిన భాధ్యత తమపై ఉందని చంద్రబాబు అన్నారు.

బాగున్న రాష్ట్రాన్ని అప్పుల్లోకి నెట్టారని, ఇప్పుడు మన రాష్ట్రానికి అప్పులు ఇచ్చే పరిస్థితి కూడ ఇప్పుడు లేదన్నారు. జిఎస్డీపి 33 పెరిగిందని, అప్పులు తెస్తే, మళ్లీ చెల్లించే సత్తా ఏపీకి లేదన్నారు. రాష్ట్రానికి రాజధాని లేదని, అలాగే పోలవరం కూడ పూర్తి చేయలేదని, మరి వైసీపీ ప్రభుత్వం ఏం చేసిందని చంద్రబాబు ప్రశ్నించారు. రాష్ట్ర వృద్ధి రేటు పూర్తిగా పడిపోయిందని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చూస్తే బాధేస్తుందని అన్నారు.

రాష్ట్రంలో ఇన్ని సమస్యలు ఉన్నప్పటికీ అన్నా క్యాంటీన్ నిర్వహిస్తున్నట్లు, అలాగే మహిళలకు దీపం పథకం 2.నీ ద్వార ఏడాదికి ఉచిత గ్యాస్ సిలిండర్లను అందిస్తున్నామన్నారు. అంతేకాకుండ దేశంలో ఎక్కడ లేని విధంగా పింఛన్ నగదును పెంచామని, ప్రతి నెలా ఉద్యోగులకు జీతాలు అందిస్తున్నట్లు సీఎం అన్నారు. వైసీపీ చేసిన అప్పుల పుణ్యమా అంటూ మళ్లీ అప్పు తెచ్చే పరిస్థితి లేదన్నారు.అన్ని సంక్షేమ పథకాలు కొనసాగిస్తామని, త్వరలో మెగా డీఎస్సీ కూడ నిర్వహిస్తున్నట్లు సీఎం పునరుద్ఘాటించారు. త్వరలో పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని, 10 లక్షల కోట్లు పెట్టుబడులతో రాష్ట్రంలోని యువతకు ఉపాధి కలుగుతుందన్నారు. తాను ఊహించని రీతిలో రాష్ట్రానికి డ్యామేజ్ చేసిన ఘనత మాజీ సీఎం జగన్ కే దక్కుతుందన్నారు.



దేవాన్స్ పై పవన్ కల్యాణ్ ప్రశంసలు

అమరావతి,జనవరి 27: చదరంగంలో 175 క్లిష్టమైన పజిల్స్ కొన్ని నిమిషాల్లోనే పూర్తి చేసి సత్తా చాటిన మంత్రి నారా లోకేష్ తనయుడు దేవాన్స్‌పై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రశంసలు కురిపించారు. చెస్‌లో మరిన్ని రికార్డులు నెలకొల్పాలని ఆకాంక్షించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా దేవాన్స్‌ను ప్రశంసించారు పవన్.

కేవలం 11నిమిషాల 59 సెకండ్

విశాఖలో మంత్రి నారా లోకేష్ ప్రజాదర్బార్.. వెల్లువెత్తిన విన్నపాలు..

విశాఖపట్నం, జనవరి 27: ఆపదలో ఉన్నవారికి నేనున్నానంటూ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అండగా నిలుస్తున్నారు. ఓ పత్రికపై పరువునష్టం కేసులో క్రాస్ ఎగ్జామినేషన్ కోసం విశాఖ వచ్చిన మంత్రి లోకేష్.. ఉదయం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 57వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. అనారోగ్యంతో బాధపడుతున్న తన మూడేళ్ల కుమార్తెకు బోన్ మారో ట్రాన్స్ ప్లాంటేషన్ చికిత్స అవసరమని, ఇప్పటికే రూ.10 లక్షలు ఖర్చయ్యాయని అనకాపల్లి జిల్లా కసింకోట మండలం కన్నురుపాలెంకు చెందిన రుత్తల ప్రభాకర్ మంత్రి నారా లోకేష్ ను కలిసి ఆవేదన వ్యక్తం చేశారు.

ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉన్న తమకు ఎటూ పాలుపోవడం లేదని, తమ కుమార్తెకు వైద్యసాయం అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. వీఎంఆర్డీయేలో 20 సంవత్సరాలు ఎన్ఎంఆర్ ఎలక్ట్రీషియన్ గా పనిచేసిన తన భర్త సర్వీసులో ఉండగానే అనారోగ్యంతో మరణించారని, కారుణ్యనియామకం కింద తనకు ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని విశాఖకు చెందిన పి.ధనలక్ష్మి మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు.

తన భర్తతో పాటు సేవలందించిన వారికి వీఎంఆర్డీయే క్రమబద్ధీకరించిందని, తన భర్త మరణించి 17ఏళ్లు గడిచినప్పటికీ తనకు ఎలాంటి సాయం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తన తండ్రి సంపాదించిన భూమి, ఇంటిని బత్తిన అప్పల్ల, బత్తిన సూరిబాబు, బత్తిన దేవి, మైనపు గణపతి, మైనపు ఈశ్వరమ్మ కలిసి కబ్జా చేశారని, విచారించి న్యాయం చేయాలని విజయనగరం జిల్లా లక్కవరపు కోట మండలం ఖాశాపేటకు చెందిన అంగటి లక్ష్మి మంత్రి లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. తన తల్లిదండ్రులిద్దరూ మరణించారని, వారు సంపాదించిన ఆస్తి తనకు దక్కకుండా వేధిస్తున్నారని కన్నీటి పర్యంతమయ్యారు. ఆర్టిస్టిక్ స్కేటింగ్ లో రాణిస్తున్న తనకు శిక్షణ కోసం ఆర్థిక సహకారం అందించాలని విశాఖపట్నం పెదవాల్తేరుకు చెందిన దొంతర గ్రీష్మ కోరారు.

గత వైసీపీ ప్రభుత్వం తొలగించిన వృద్ధాప్య పెన్షన్ ను పునరుద్ధరించాలని విశాఖపట్నం సీతంపేటకు చెందిన అవ్వకాంతం విజ్ఞప్తి చేశారు. హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం ఆర్టీఈ యాక్ట్ రూల్ 14 అనుసరించి ఫారమ్ నెం.1ను ఈ నెల 31లోగా సమర్పించాల్సి ఉందని, అయితే ఫారమ్ నెం.1ను సమర్పించేందుకు మరికొంత గడువు ఇప్పించాలని ఏపీ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ (ఏపీపీఎన్ఏ) ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. విశాఖ మురళీనగర్ లో సబ్ పోస్టాఫీసు సౌకర్యం కల్పించాలని మురళీనగర్ రెసిడెన్స్ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. ఆయా అర్జీలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు.

ఉత్తరాఖండ్‌లో ఉమ్మడి పౌరస్మృతి

డెహ్రాడూన్ జనవరి 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్):: బీజేపీ పాలిత రాష్ట్రం ఉత్తరాఖండ్‌లో ఉమ్మడి పౌరస్మృతి సోమవారం నుంచి అమల్లోకి వచ్చింది. దాని లోని విధి విధానాలకు సంబంధించిన పోర్టల్‌ను ముఖ్య మంత్రి పుష్కర్‌సింగ్ ధామి ఆవిష్కరించారు. ఉమ్మడి పౌరస్మృతి ద్వారా పౌరులందరికీ, సమానమైన హక్కులు, బాధ్యతలు దక్కేలా చూస్తామని ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి వెల్లడించారు. ఈరోజు ఉత్తరాఖండ్‌కే కాకుండా యావత్ దేశానికి చారిత్రాత్మకమైన రోజని, దేశంలో యూసీసీ అమలు చేసిన తొలి రాష్ట్రంగా ఉత్తరాఖండ్ నిలిచిందన్నారు. ఉమ్మడి పౌరస్మృతి అమలుతో నిజమైన మహిళా సాధికారత కనిపిస్తుందని పేర్కొన్నారు. వారి హక్కులను కాలరాసే బాల్యవివాహాలు , ట్రిపుల్ తలాక్ , విడాకులు, ఆస్తుల వారసత్వం, బహుభార్యత్వం వంటి దురాచారాలను పూర్తిగా రూపుమాపడానికి యూసీసీ తోడ్పడుతుందని ధామి తెలిపారు. ఉమ్మడి పౌరస్మృతి ఏ మతానికి వర్గానికి వ్యతిరేకం కాదనే విషయాన్ని స్పష్టం చేయాలనుకుంటున్నట్టు వివరించారు. రాజ్యాంగం లోని ఆర్టికల్ 342 కింద పేర్కొన్న పలు షెడ్యూల్డ్ తెగలను దీని నుంచి దూరంగా ఉంచామని, తద్వారా ఆ తెగలు వారి హక్కులను పరిరక్షించుకోవచ్చని అన్నారు.

న్యాయం జరిగే వరకు నిలదీస్తా

-ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



హైదరాబాద్, జనవరి 27:అర్హులకు న్యాయం జరిగే వరకు ప్రభుత్వాన్ని నిలదీస్తామని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు, రైతు భరోసా పథకాలకు సంబంధించిన మంజూరీ పత్రాల ప్రక్రియను మండల పరిధిలోని సరస్వతీగూడ గ్రామంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అర్హులకు మంజూరు పత్రాలను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వానిది గొప్పలే తప్పా.. చేసింది శూన్యమని, అర్హులకు న్యాయం చేయాలని ప్రశ్నిస్తే ప్రతి పక్షాలు అడ్డుకుంటాయని పేర్కొనడం సిగ్గుచేటన్నారు.

ఎకరం భూమి ఉన్న వారికి కూడా ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. గుంట భూమి ఉన్నా.. ఎంపిక చేయడం లేదని చెప్పడం సిగ్గుచేటన్నారు. తాము అధికారంలోకి వస్తే.. రైతు బంధు పథకం కింద ఎకరాకు రూ. 15 వేల రూపాయలు ఇస్తామని చెప్పి, వాన కాలం రైతు బంధును ఎగ్గొట్టి ఇప్పుడు ఎకరాకు రూ. 12వేలు ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పడం మాట తప్పినట్లు కాదా అని ప్రశ్నించారు. ఎన్ని సార్లు సర్వేల పేరిట కాలయాపన చేస్తారని ప్రశ్నించారు. అర్హులైన ప్రజలందరికీ పథకాలను వర్తింప చేయకుండా మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేయడంపై అభ్యంతర వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మాటలతో కాలం గడుతున్నదని చెప్పారు. గ్యారంటీలు ప్రతి ఒక్కరికీ అందాలన్నారు. ప్రతి ఒక్కరికీ న్యాయం చేసి భవిష్యత్‌లో పొరపాట్లు జరుగకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సుధారాణి, ఎంపీడీవో సరిత, తహసీల్దార్ గోపాల్, మాజీ మార్కెట్ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, వైస్ చైర్మన్ గోపీరెడ్డి విజేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు రాము ముదిరాజ్, జంగయ్య, ఈర్లపల్లి భూపాల్‌రెడ్డి, గంగాపురం గోపాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు గంగాపురం లక్ష్మీనర్సింహారెడ్డి, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మన్నే జయేందర్ ముదిరాజ్, మహిళా అధ్యక్షురాలు తాండ్ర ఇందిరమ్మ దేవేందర్ తదితరులుపాల్గొన్నారు.

అర్హులను ఎంపిక చేయలేదంటూ..

ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రజలతో మాట్లాడుతుండగా ప్రజలు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ, 'జాబితాలో అర్హుల పేర్లు ఎంపిక చేయలేదు' అని నిలదీశారు. కాంగ్రెస్ నేత విష్ణువర్ధన్‌రెడ్డి, కల్పించుకొని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రజలను రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. స్పందించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రజలను రెచ్చగొట్టే అవసరం తనకు లేదని, అర్హులకు న్యాయం చేయాలని అధికారులకు సూచిస్తున్నానని చెప్పారు. దీంతో సభలో కొంత సేపు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నాయకుల మధ్య గొడవ జరుగుతుండడంతో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కల్పించుకొని ఇరు వర్గాలను శాంతింప చేశారు.

ఓయూలో డిజిటల్ మార్కెటింగ్‌పై ఉచిత శిక్షణ ప్రారంభం

హైదరాబాద్, జనవరి 27:ఉస్మానియా యూనివర్సిటీ హ్యూమన్ క్యాపిటల్ డెవలప్‌మెంట్ సెంటర్ (హెచ్‌సీడీసీ)లో 'డిజిటల్ మార్కెటింగ్'పై ఉచిత ఐదు రోజుల శిక్షణసోమవారం ప్రారంభమైంది. ఈ శిక్షణ ప్రారంభోత్సవానికి హెచ్‌సీడీసీ డైరెక్టర్ ప్రొఫెసర్ నీవీ రంజని, కోఆర్డినేటర్ డాక్టర్ మురళీధర్‌రెడ్డి

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిజిటల్ మార్కెటింగ్ శిక్షణా ప్రాధాన్యతను వివరించారు. ఈ శిక్షణ ద్వారా వివిధ డిజిటల్ వేదికలపై ప్రాక్టికల్ నైపుణ్యాలను అలవర్చడంతో పాటు వారి ఉద్యోగావకాశాలను మరింత మెరుగుపరుస్తుందని చెప్పారు.

చందన్ మిశ్రా ఏనగేష్‌ను బేషరతుగా విడుదల చెయ్యాలి

-సీపీఐ(యం ఎల్) సీపీ రెడ్డి పార్టీ కేంద్ర కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్

హైద్రాబాద్ జనవరి 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్)(:హైద్రాబాద్ కూకట్ పల్లి కి చెందిన చందన్ మిశ్రాఏ నగేష్ ను గత మూడు రోజుల క్రితం చింతూరు పోలీస్ లు సివిల్ డ్రెస్ లో వచ్చి ఎత్తుకెళ్లారు అతనిపై మావో యిస్టు లో అజ్ఞాతంగా పని చేస్తున్నా డని కారణాలు చూపె దుతున్నారు ఆయనపై మోపిన "ఉపా " చట్టం తో సహా అనేక క్రిమినల్ కేసులు నమోదు చేశారు,వీటిని వెంటనే యెత్తి వెయ్యాలని చందన్ మిస్త్ర నుఏనగేష్ ను బేషరతుగా విడుదల చెయ్యాలని సీపీఐ(యం ఎల్) సీపీ రెడ్డి పార్టీ కేంద్ర కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు

కందులు కొనుగోలు చేయడం లేదంటూ ఎమ్మెల్యే పల్లాకు రైతుల ఫిర్యాదు

చేర్యాల, జనవరి 27 : వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రంలో తమ కందులు కొనుగోలు చేయడం లేదని పలువురు రైతులు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ ముందు తమ గొడును వెల్లబోసుకున్నారు. కందులు కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామానికి చెందిన రైతులు ఎమ్మెల్యేను కోరారు. చేర్యాలలో పలు కార్యక్రమాలలో పాల్గొనేందుకు ఎమ్మెల్యే వచ్చినట్టు సమాచారం అందుకున్న సదరు రైతులు ఎమ్మెల్యేను కలిశారు. తాము కందులు తీసుకువచ్చామని, లారీ లోడ్ కావడం లేదని తదితర సమాధానాలు చెబుతూ కందులు కొనుగోలు చేయడం లేదని ఎమ్మెల్యేకు తెలిపారు. రైతుల సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే పల్లా వెంటనే సంబంధిత శాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వెంటనే రైతుల కందులు కొనుగోలు చేయాలని, ప్రారంభం రోజున ఆదరబాదరగా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభింపజేసిన నాయకులు ఇప్పుడు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. కేంద్రానికి రైతులు తీసుకువచ్చిన కందులను ఎలాంటి కోర్రీలు పెట్టకుండా ప్రభుత్వ మద్దతు ధర అందే విధంగా కొనుగోలు జరిపించాలని ఆదేశించారు.

కేసీఆర్‌ను కలిసేందుకు పాదయాత్రగా బలుదేరిన పరమేశ్వర్ పాటిల్ బృందం

హైదరాబాద్, జనవరి 27: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కలిసేందుకు మాజీ సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్ బృందం పాదయాత్రగా బయలుదేరారు. వివరాల్లోకి వెళ్తే..సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండల పరిధిలోని మేదపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్ ఆధ్వర్యంలో సుమారు 100 మంది యువకులతో కేసీఆర్‌ను(ఐఅఖీ) కలిసేందుకు సోమవారం సంగమేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. కేసీఆర్ నిండునూరేళు ఆయురారోగ్యలతో ఉండాలని స్వామి వారికి అభిషేకం, మహా మంగళ హారతి వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాలుగు రోజుల పాటు సాగే పాదయాత్ర గజ్వేల్ మీదుగా ఎర్రవల్లిలోని వారి ఫామ్ హౌస్ వరకు 140 కిలోమీటర్లు సాగునుంది.

ఈ పాదయాత్రను జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శివ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. కేసీఆర్‌పై ఉన్న అభిమానంతో పాదయాత్రగా వేళుతున్న పరమేశ్వర్ పటేల్ వారి బృందానికి ఎక్కడ ఎలాంటి సమస్యలు రాకుండా అన్ని విధాలుగా చూసుకుం టుమని ఎమ్మెల్యే, డీసీఎంఎస్ చైర్మన్‌లు అన్నారు. పరమేశ్వర్ పటేల్ మాట్లాడుతూ..కేసీఆర్ అంటే నాకు ఇష్టం ఆయన పాలన చాలా బాగు ంటుందని, పదేండ్లలో తెలంగాణ రాష్ట్రం విలువను పదిరెట్లు పెంచారన్నారు. ఆయన లేని లోటు రాష్ట్ర ప్రజలకు స్పష్టంగా తెలుస్తుందన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం వలన ప్రజలు ఎదుర్కోంటున్న సమస్యలను వివరిస్తామన్నారు. పాదయాత్రకు బయలుదేరుతున్న వారిలో బస్వరాజ్, ప్రశాంత్, మారుతి, చంద్రయ్య, మాణిక్, వెంకట్, సతీష్, పాండు, బోయిని పాండు, విజయ్, శ్రీనివాస్, మోహన్, అవసలి బస్వరాజ్, రాము, అశోక్, శివు, వీరన్న, గోపాల్, దత్తు, ప్రదీప్, నవీన్, రాషాబ్ షకీల్ తదితరులు ఉన్నారు.

నౌకావాణిజ్య సంబంధాలు పటిష్టం.. ఇండొనేషియా నౌకాదళ ప్రతినిధి వర్గానికి భారతీయ నౌకాదళం అతిథి సత్కారం

న్యూఢిల్లీ, జనవరి 27: ఈ సంవత్సరం మన దేశ గణతంత్ర దినోత్సవ పరేడ్‌కు ముఖ్య అతిథిగా వచ్చిన ఇండొనేషియా అధ్యక్షుడు శ్రీ ప్రబోవో సుబియాంతో వెంట ఉన్నతస్థాయి ప్రతినిధి వర్గం కూడా తరలివచ్చింది. ఆ ప్రతినిధి వర్గంలో ఇండొనేషియా నౌకాదళ ప్రధానాధికారి అడ్మిరల్ ముహమ్మద్ అలీ కూడా ఒకరు. ఆయన భారత్‌లో ఆధికారిక పర్యటనకు వచ్చారు. ఆయన రాక సందర్భంగా భారతీయ నౌకాదళం ప్రధానాధికారి అడ్మిరల్ దినేశ్ కె. త్రిపాఠి ఆయనతో కలసి, నౌకా వాణిజ్యాన్ని నెరపుతున్న రెండు సన్నిహిత ఇరుగు పొరుగు దేశాలైన భారత్, ఇండొనేషియాల పరస్పర సంబంధాలను పటిష్ఠపర్చుకోవడంతోపాటు నౌకావాణిజ్య సహకారాన్ని బలోపేతం చేసుకోవడం అనే అంశంపైన చర్చలు నిర్వహించారు.

రెండు దేశాల నౌకాదళ ప్రధానాధికారుల మధ్య జరిగిన చర్చల్లో 'సముద్ర శక్తి సహకారం' వంటి సంయుక్త కార్యక్రమాలను ముందుకు తీసుకుపోవడం, కార్యకలాపాల నిర్వహణలో పరస్పరం సహకరించుకోవడం, సముద్ర మార్గంలో దోపిడీలు, తదితర చట్టవిరుద్ధ కార్యకలాపాలు సహా ఉభయ దేశాలకు ఎదురవుతున్న సవాళ్లను కలిసికట్టుగా పరిష్కరించుకోవడం వంటివి ప్రస్తావనకు వచ్చాయి.

ఈ పర్యటనలో భాగంగా ఇన్ఫర్మేషన్ ఫ్యుజన్ సెంటర్–ఇండియన్ ఓషన్ రీజియన్ (ఐఎఫ్‌సి–ఐఓఆర్), వెపన్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ సిస్టమ్స్ అండ్ ఇంజినీరింగ్ ఎస్టాబ్లిష్‌మెంట్ (డబ్ల్యూఈఎస్ఈఈ) వంటి కీలక నౌకావాణిజ్య సంస్థలతో చర్చించడం కూడా ఇందులో భాగంగా ఉన్నాయి. ప్రాంతీయ సహకారాన్ని పెంచుకోవడంపై ఇప్పటికన్నా ఎక్కువ శ్రద్ధ వహించడం, నౌకావాణిజ్య రంగంలో చైతన్యాన్ని పెంచుకోవడంపై ఈ సందర్భంగా దృష్టి పెడుతున్నారు. బ్రహ్మోస్ ఏరోస్పేస్ ప్రైవేట్ లిమిటెడ్ (బీఏపీఎల్)ను కూడా అడ్మిరల్ ముహమ్మద్ అలీ సందర్శించారు. రక్షణ, వ్యూహాత్మక రంగాలలో ద్వైపాక్షిక సహకారాన్ని మరింత బలపర్చుకొనే విషయాల్లో తనకున్న ఆలోచనలనూ, లోతైన అవగాహననూ ఈ సందర్భంగా భారత్ అధికారులకు వెల్లడించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.

భారతీయ నౌకాదళంతోనూ, రక్షణ రంగ ఆసక్తిదారులతోనూ అడ్మిరల్ ముహమ్మద్ అలీ వివిధ కార్యక్రమాల్లో పాల్గొనడం ప్రాంతీయ సహకారాన్ని ప్రోత్సహించుకోవాలన్న ఉమ్మడి కట్టుబాటుకు అద్దంపట్టడంతోపాటు నౌకావాణిజ్యానికి భద్రమైన, శాంతియుత వాతావరణాన్ని ఏర్పరచాలనే తపనను కనబరుస్తోంది.

టిజీవోల డైరీని ఆవిష్కరించిన కలెక్టర్ ప్రావీణ్య.

హన్మకొండ, జనవరి 27:(నేటినిజం ప్రతినిధి)తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ 2025 డైరీ ని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ఐఏఎస్ ఆవిష్కరించారు. సోమవారం సాయంత్రనీ టిజీవో భవన్లో జరిగిన కార్యక్రమంలో డైరీని ఆవిష్కరించిన అనంతరం కలెక్టర్ గారు మాట్లాడుతూ జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాల అమలులో గెజిటెడ్ అధికారుల పాత్ర కీలకమైనదన్నారు. సంక్షేమ ఫలాలను పేదలకు అందించడం కోసం చిత్తశుద్ధితో, సమన్వయంతో పనిచేసి అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సూచించారు, హనుమకొండ జిల్లాను రాష్ట్రంలో ముందువరుసలో ఉంచేందుకు అధికారులందరి సహకారం అందించాలన్నారు. జిల్లాలోని అధికారులకు ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకొని వస్తే వెంటనే పరిష్కరిస్తానని తెలియజేసారు.

టిజీవో భవన నిర్మాణానికి స్థలం కేటాయించేందుకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. టిజీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నమనేని జగన్ మోహన్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు ఉన్న పెద్ద సంఘం తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అని అందులో అన్ని శాఖల అధికారులు ఉన్నారని, వారందరి సహకారం ప్రభుత్వం చేపట్టే అన్ని అభివృద్ధి, సంక్షేమ పతకాలను జిల్లా కలెక్టర్ మార్గదర్శనం లో ప్రజలకు చేరవేసేందుకు టిజీవో అసోసియేషన్ ఎల్లప్పుడూ ముందు ఉంటుందని తెలియజేసారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య జిల్లాలోని అధికారులు ఏ ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అమలు కావడానికి తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం కార్యవర్గ సభ్యులు పూర్తిస్థాయిలో సహకరిస్తామని, నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అధ్యక్షులు మురళీధర్ రెడ్డి మాట్లాడుతూగెజిటెడ్ అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిష్కరిస్తున్న కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కలెక్టర్ ప్రావీణ్య , అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి , రాష్ట్ర ఉపాధ్యక్షులు జగన్మోహన్ రావు , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇ.వి. శ్రీనివాస రావు గారు, జిల్లా ఆర్డీవో రమేష్ రాథోడ్ గారు, హనుమకొండ జిల్లా అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, కార్యదర్శి ఫణి కుమార్, జిల్లా అధికారులు, గెజిటెడ్ అధికారుల సంఘ సభ్యులు రఘుపతి రెడ్డి, చేతన్ రెడ్డిలు పాల్గొన్నారు.

దగ్గరి బంధువుతో సహజీవనం.. కాలిన సూట్‌కేసులో మహిళ మృతదేహం..!

న్యూఢిల్లీ, జనవరి 27: ఆమె ఏడాదిపాటు తన దగ్గరి బంధువుతో సహజీవనం చేసింది. అనంతరం కుటుంబాన్ని వదిలేసి తనతోనే ఉండాలని అతడిపై ఒత్తిడి చేసింది. అందుకోసం తనను పెళ్లి చేసుకోవాలని కోరింది. అయితే ఆమెను పెళ్లి చేసుకోవడం ఇష్టం లేదని అతను నిరాకరించాడు. అయినా ఆమె ఒత్తిడి చేయడంతో కొట్టి చంపాడు. మృతదేహాన్ని సూట్‌కేసులో పెట్టి, నిర్మానుష్య ప్రదేశంలో పడేసి, డీజిల్ పోసి నిప్పటించాడు. తూర్పు ఢిల్లీ లోని ఘాజీపూర్ ఏరియా లో ఆదివారం ఈ ఘటన చోటుచేసుకుంది.

వివరాల్లోకి వెళ్తే.. ఘాజీపూర్ ఏరియాలో ఆదివారం ఉదయం కాలిన సూట్‌కేసులో మహిళ మృతదేహం కనిపించింది. దాంతో పోలీసులు ఘటనా ప్రాంతానికి వెళ్లి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఘటనా ప్రాంతంలో ఉన్న సీసీ ఫుటేజ్‌ను పరిశీలించారు. మృతదేహం బయటపడటానికి కొన్ని గంటల ముందు హ్యుందాయ్ వెర్నా కారు అక్కడ అనుమానాస్పదంగా ఉన్నట్లు గుర్తించారు. వెంటనే కారు ఓనర్‌ను సంప్రదించగా దాన్ని అమిత్ తివారీ (22) అనే వ్యక్తికి విక్రయించినట్లు తెలిపాడు.

అమిత్ తివారీని పట్టుకుని తమదైన శైలిలో విచారించగా నేరం ఒప్పుకున్నాడు. మృతురాలు శిల్పా పాండే (22) తన దగ్గరి బంధువని, ఆమెతో ఏడాదిపాటు సహజీనం చేశానని చెప్పాడు. ఆమె కుటుంబాన్ని విడిచిపెట్టి వచ్చి పెళ్లి చేసుకోవాలని తనపై ఒత్తిడి తెచ్చిందని, అందుకే ఆమెను కొట్టి చంపానని తెలిపాడు. ఆ తర్వాత మృతదేహాన్ని పడేయడం కోసం స్నేహితుడు అనూజ్ సాయం తీసుకున్నాని చెప్పాడు. దాంతో పోలీసులు అనూజ్‌ను కూడా అదుపులోకి తీసుకున్నారు. శిల్పా పాండే మృతదేహాన్ని పోస్టుమార్టానికి పంపించారు. శిల్పా పాండే తల్లిదండ్రులు గుజరాత్‌లోని సూరత్ వాసులుగా పోలీసులు విచారణలో తేలింది.

మూడేండ్లకే సెబీ చైర్‌పర్సన్ పదవీ కాలం ముగుస్తుందా..?! కొత్త సెబీ చీఫ్ కోసం దరఖాస్తులు ఆహ్వానించిన కేంద్రం..!

న్యూఢిల్లీ, జనవరి 27:ı దేశీయ స్టాక్ మార్కెట్‌ల నియంత్రణ సంస్థ 'సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (ఞఇఐ)' చైర్‌పర్సన్ నియామకానికి కేంద్ర ప్రభుత్వం సోమవారం చర్యలు చేపట్టింది. ప్రస్తుత సెబీ చైర్‌పర్సన్ మాధాబీ పురి బుచ్ పదవీ కాలం ఫిబ్రవరి 28తో ముగియనున్నది.

ఆమె పదవీ కాలానికి నెల రోజుల ముందే కేంద్రం కొత్త సెబీ చైర్‌పర్సన్ నియామకానికి అప్లికేషన్లను ఆహ్వానించడం గమనార్హం. మాధాబీ పురి బుచ్ పరస్పర ప్రయోజనాల వివాదంలో చిక్కుకున్నారు.

సెబీ చైర్‌పర్సన్ పదవి కోసం ఆసక్తి గల వారు వచ్చేనెల 17 లోగా దరఖాస్తు చేసుకోవాలని కేంద్ర ఆర్థికశాఖ జారీ చేసిన వాణిజ్య ప్రకటనలో తెలిపింది. 5

0 ఏండ్ల పై బడిన వారు 25 ఏండ్ల వృత్తి నైపుణ్యం గల వారు ఈ పోస్టుకు అర్హులని పేర్కొంది. స్టాక్ మార్కెట్లలో తలెత్తే సమస్యలను పరిష్కరించగల సామర్థ్యం కలిగి ఉండాలని వెల్లడించింది. న్యాయ, ఫైనాన్స్, ఆర్థిక, అకౌంటెన్సీలో ప్రత్యేక పరిజ్ఞానం కలిగి ఉండాలని పేర్కొంది.

సెబీ చైర్‌పర్సన్ పదవికి ఇబ్బంది కలిగించేలా ఆర్థిక, ఇతర ప్రయోజనాలు పొందుతూ ఉండ కూడదని కేంద్రం తెలిపింది.

ఈ పదవికి ఎంపికైన వారు ఐదేండ్లు లేదా వారికి 65 ఏండ్ల వయస్సు వచ్చే వరకూ కొనసాగుతారని వివరించింది. అయితే, 2022లో సెబీ చైర్‌పర్సన్‌గా నియమితులైన మాధాబీ బుచ్ పురి పదవీ కాలం మూడేండ్లకే ముగిసిపోతున్నది.

అదానీ గ్రూప్‌తో ఆమెకు సంబంధం ఉందని యూఎస్ షార్ట్ సెల్లర్ హిండెన్ బర్గ్ రీసెర్చ్ గతేడాది ఆరోపణలు గుప్పించింది. హిండెన్‌బర్గ్ ఆరోపణల నేపథ్యంలో సెబీ చైర్‌పర్సన్‌గా రాజీనామా చేయాలని మాధాబీ బుచ్ పురిని కాంగ్రెస్ పార్టీ పదేపదే డిమాండ్ చేసింది. ఇక ఆమె వ్యవహారశైలికి వ్యతిరేకంగా గతేడాది సెబీ ఉద్యోగులు ఆందోళన బాట పట్టారు.

కేంద్రమంత్రి కట్టర్ ప్రకటన పట్ల హర్షం వ్యక్తం చేసిన కోతి రాంపూర్ ప్రజలు..

-బిజెపి నేత మాసం గణేష్ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రులు కట్టర్, బండి సంజయ్ కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం..

రాజన్న సిరిసిల్ల, జనవరి 27:(నేటినిజం ప్రతినిధి): కోతి రాంపూర్ ప్రజలకు జీవన్మరణ సమస్యగా మారిన డంపింగ్ యార్డ్ సమస్యను పరిష్కరిస్తామని కేంద్రమంత్రి మనోహర్ లాల్ కట్టర్ హామీ ఇవ్వడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా ప్రజలను ఇబ్బంది పెడుతూ, వేధిస్తున్న డంపింగ్ యార్డ్ కు సమస్యకు పరిష్కారం లభించేలా కృషి చేసిన కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కి, ఎంత ఖర్చయినా కేంద్రమే భరిస్తుందని ఇటీవల కరీంనగర్ బహిరంగ సభ వేదికగా హామీ ఇచ్చిన కేంద్రమంత్రి కట్టర్ కి కృతజ్ఞతలు తెలుపుతూ సోమవారం రోజున కోతి రాంపూర్ బిజెపి నేత మాసం గణేష్ ఆధ్వర్యంలో స్థానికగాంధీ విగ్రహం వద్ద సంబరాలు చేపట్టి, కేంద్ర మంత్రులు కట్టర్, బండి సంజయ్ కుమార్ ల చిత్రపటాలకు పాలాభిషేకాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నేతలు కళ్లెం వాసుదేవ రెడ్డి, మాసం గణేష్ లు మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా డంపింగ్ యార్డ్ వల్ల కోతి రాంపూర్ ప్రజలను అనేక రకాలుగా ఇబ్బందులు పడ్డారని , ముఖ్యంగా అనారోగ్యాల బారిన పాడిన ప్రజలు ఎంతోమంది ఉన్నారని తెలిపారు. డంపింగ్ యార్డ్ తో కోతి రాంపూర్ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని, ఈ సమస్యపై అనేకసార్లు పోరాటాలు, విజ్ఞప్తులు చేసిన ఏ ఒక్కరూ పట్టించుకోలేదన్నారు. ఇటీవల కరీంనగర్ పట్టణంలో జరిగిన బహిరంగ సభ వేదికగా కేంద్రమంత్రి కట్టర్ డంపింగ్ యార్డ్ సమస్యపై ప్రకటన చేసిన నేపథ్యంలో కోతి రాంపూర్ ప్రజలంతా సంతోషంగా ఉన్నారని తెలిపారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ డంపింగ్ యార్డ్ సమస్యను కేంద్రమంత్రి కట్టర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం కోసం కృషి చేసినందుకు కోతి రాంపూర్ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్, సౌత్ జోన్ కన్వీనర్ గాయత్రి, జిల్లా వాణిజ్య సెల్ కన్వీనర్ శివానందం, మోహన్, కిరణ్, రమేష్ ,సాగర్ సాయిరాం ,లింగమూర్తి ,సందీప్ ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

పుష్పలంకరణ వేడుకలో పాల్గొన్న డీసీసీబీ డైరెక్టర్ మల్లిబాబు యాదవ్

ఖమ్మం, జనవరి 27 (నేటినిజం ప్రతినిధి) ఖమ్మం కార్పొరేషన్ 15వ డివిజన్ కొత్తగూడెం కు చెందిన యాదవ సంఘం నాయకులు పల్లెబోయిన పుల్లారావు-సుజాతల కూతురు చి. కుసుమాంజలి పుష్పాలంకరణ సందర్భంగా జరిగిన వేడుకలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని పుష్పాక్షితలు వేసి ఆశీర్వదించారు. కార్యక్రమంలో హాజరైన పలువురు యాదవ సంఘం నాయకులు, యాదవులు జరిగిన చర్చలో మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ...యాదవులకు చట్టసభలలో గాని, జిల్లా స్థాయి రాష్ట్రస్థాయిలో ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, సముచిత స్థానం కల్పించే వరకు, గొర్రెల పెంపకం దారుల సమస్యలు పరిష్కారం కొరకు గతంలో జరిగినట్లుగా ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందని, వర్గాల కతీతంగా, పార్టీలకతీతంగా యాదవులు ఐకృతతో సమస్యల కొరకు కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో చిలకల వెంకట నరసయ్య, పల్లెబోయిన రామ సంగం, రాములమ్మ, యరగొర్ల హనుమంతరావు, మొరిచేంకల కోటయ్య, చేతుల నాగేశ్వరరావు, వేంకల నాగేశ్వరావు, మలీదు వెంకటేశ్వర్లు, బొల్లి కొమరయ్య, చిర్ర శంకర్, తుప్పటి రవి, పుచ్చకాయల వెంకటేశ్వర్లు, బమ్మిడి శ్రీనివాస్, బొల్లు సైదులు, పొదిలి సతీష్, దుబాకుల వెంకటేశ్వర్లు, బండారి ప్రభాకర్, సత్తి, వెంకన్న, తదితరులున్నారు.

కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు.

-విగ్రహాన్ని ఆవిష్కరించిన మేయర్ సునీల్ రావు..

కరీంనగర్, జనవరి 27: (నేటినిజం ప్రతినిధి) ఒకటో డివిజన్ తీగల గుట్టపల్లి కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. తీగల గుట్టపల్లి లో ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహాన్నిసోమవారం రోజున మేయర్ సునీల్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేయర్ సునీల్ రావు , కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ అభ్యున్నతి కోసం ఆలోచన చేసిన మహనీయుల్లో అంబేద్కర్ ఒకరన్నారు. దేశానికి అంబేద్కర్ చూపిన మార్గం,రాజ్యాంగం నేడు దిక్సూచిలా మారిందన్నారు. అంటరానితనం, కుల వివక్ష , స్వేచ్ఛ, సమానత్వం పై అంబేద్కర్ అలుపెరుగని పోరాటం చేశారని తెలిపారు. విగ్రవిష్కరణ కార్యక్రమ సందర్భంగా కార్పొరేటర్ శ్రీనివాస్ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్లు రావర్తి విజయ, బండ సుమా రమణారెడ్డి, సతీష్ , దురిశెట్టి అనుప్, కాసర్ల ఆనంద్ బిజెపి మీడియా కన్వీనర్ కటకం లోకేష్, కైలాస నవీన్ , తెలంగాణ అంబేద్కర్ సంఘం తీగలగుట్టపల్లి నాయకులు జంగపెల్లి వినోద్ కుమార్ ,జకినపల్లి రాజు ,నెరవట్ల మధు ,నీరుకుల్ల మహేందర్,కన్నం నవీన్ , కొంకటి ప్రవీణ్ ,నీరుకుల్ల కళ్యాణ్ , జంగం వినయ్,ఆరెపల్లి సిద్ధార్థ్ లతోపాటు మాజీ సర్పంచ్జంగపల్లి మల్లయ్య ,కవంపల్లి రవీందర్,నీరుకుల్ల అనిల్ కుమార్అంబేద్కర్ సంఘం నాయకులు రాష్ట్ర నాయకులుసుద్దాల లక్ష్మణ్ సముద్రాల అజయ్,జిల్లాఅధ్యక్షులు గొష్కి శంకర్ ,రాష్ట్ర కార్యదర్శి గజ్జల ఆనందరావు రాష్ట్ర ప్రణాళిక టి ఏ వై ఎస్ సంఘం అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

వంద మంది ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు మంత్రి శ్రీ జయంత్ చౌధరి సన్మానం ..

నైపుణ్యం కల శ్రామికులకు ప్రపంచ దేశాల్లో గిరాకీ ఉంది: మంత్రి

న్యూఢిల్లీ, జనవరి 27:భారత 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కౌశల్ భవన్‌లో నిర్వహించిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో కేంద్ర నైపుణ్యాభివృద్ధి, ఔత్సాహిక పారిశ్రామికత్వ శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర), విద్యాశాఖ సహాయ మంత్రి శ్రీ జయంత్ చౌధరి మన దేశంలో వివిధ ప్రాంతాల్లో నైపుణ్యాలకు సంబంధించిన విస్తారిత అనుబంధ వ్యవస్థ (స్కిల్ ఇకో సిస్టమ్)లో ఘన విజయాలను సాధించిన 100 మంది ప్రముఖ ఔత్సాహిక పారిశ్రమికవేత్తలను సన్మానించారు. భారత ప్రభుత్వం ఆహ్వానించిన ఈ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను స్కిల్ ఇండియా మిషన్‌లో భాగంగా దేశ వృద్ధి, నవకల్పనలను వేగంగా ముందుకు తీసుకుపోవడంలో కీలక పాత్రను పోషించినందుకు గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో ప్రత్యేక అతిథులుగా కూడా గౌరవించారు.

దావోస్‌లో నిర్వహించిన వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ – డబ్ల్యూఈఎఫ్ 2025 వార్షిక సమావేశంలో పాల్గొని తిరిగి వచ్చిన శ్రీ చౌధరి వ్యాపార రంగంలో ప్రపంచ ప్రముఖులతో తాను నిర్వహించిన సంభాషణల సారాంశాన్ని ఈ కార్యక్రమంలో పంచుకొన్నారు. "భారత్‌కు చెందిన నైపుణ్యం గల కార్మికులకు ప్రపంచంలో గొప్ప గుర్తింపు లభిస్తోంది. మన ప్రతిభావంతులకు వేనోళ్ల ప్రశంసలు దక్కుతున్నాయి. మనం ప్రపంచంలో నైపుణ్య రాజధానిగా ఎదుగుతుండడం శ్రేష్ఠత్వానికి మనం ఎంతగా కట్టుబడి ఉన్నామో తెలిపే నిదర్శనంగా ఉంది" అని మంత్రి అన్నారు. దావోస్‌లో జరిపిన చర్చలలో దీర్ఘకాలికత్వం, క?త్రిమ మేధ (ఏఐ) వంటి అత్యాధునిక టెక్నాలజీలు, మహిళల నాయకత్వంలో అభివృద్ధి సాధనపై అమిత శ్రద్ధ వంటి అంశాలు చోటుచేసుకున్నాయని ఆయన అన్నారు.

భారతదేశంలో అంకుర సంస్థల విస్తారిత అనుబంధ వ్యవస్థ ప్రపంచంలోనే అతి పెద్దది. 118 యూనికార్న్‌లు మన దేశంలో ప్రస్తుతం పనిచేస్తున్నాయి. వీటి విలువ 354 బిలియన్ (35400 కోట్ల) డాలర్లు. దార్శనిక విధానాలు, వాటిని తు.చ. తప్పకుండా అమలు చేయడంతోపాటు ఔత్సాహిక పారిశ్రామికవేత్తల ధీరత్వాలతో ఈ విజయం సాధ్యపడింది. ఎంఎస్ఎంఈ రంగం పోషిస్తున్న కీలక పాత్రకు ప్రాధాన్యాన్ని ఇస్తున్న అంశం కూడా ప్రస్తావనకు వచ్చింది. ఈ రంగంలో 63 మిలియన్ (6 కోట్ల 30 లక్షల) వ్యాపార సంస్థలు పనిచేస్తున్నాయి. ఈ సంస్థలలో 11 కోట్ల మందికి పైగా ఉపాధిని పొందుతున్నారు. జీడీపీ (స్థూల దేశీయోత్పత్తి)లో 30 శాతం వాటాతోపాటు ఎగుమతుల్లో 45 శాతం వాటాను సమకూరుస్తోంది ఈ రంగమే. దీనికి అదనంగా, స్కిల్ ఇండియా మిషన్ గణనీయ మార్పులకు కారణమవుతూ తన ప్రభావాన్ని చూపుతోందన్న విషయాన్నీ, యువతకు సాధికారతను కల్పించడంలో, మన దేశాన్ని స్వయంసమృద్ధమైంది (ఆత్మనిర్భర్ భారత్)గా మలచడంలో స్కిల్ ఇండియా మిషన్ పోషిస్తున్న పాత్రనూ లెక్కలోకి తీసుకొన్నారు.

నైపుణ్యం సాధించిన ప్రతిభావంతుల నిలయంగా భారత్ పేరు తెచ్చుకోవడానికి తోడ్పడిన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను శ్రీ జయంత్ చౌధరి అభినందించారు. "ఈ జాతీయ సంబరంలో 100 మంది ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పాలుపంచుకోవడం మన నైపుణ్య సాధన ప్రధాన కార్యక్రమాలు ప్రభావాన్ని చాటుతోంది. ఈ కార్యక్రమాలు దేశమంతటా వ్యక్తులకు సాధికారతను కల్పించి, దీర్ఘకాలం పాటు మనుగడలో ఉండగల జీవనోపాధి మార్గాలను ఏర్పరిచాయి. అంతేకాక, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఇతరులకు సైతం ప్రేరణనిస్తున్నాయి" అని ఆయన అన్నారు.

రాజస్థాన్,ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, ఛత్తీస్‌గఢ్‌లతోపాటు ఈశాన్య ప్రాంతాల వంటి విభిన్న ప్రాంతాలకు చెందిన ఈ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ఎంతో శ్రమిస్తున్నారని మంత్రి ప్రధానంగా చెప్పారు. ఝార్ఖండ్ లో రాంగఢ్ నివాసి శ్రీ రితేంద్ర ప్రసాద్ అనే ఔత్సాహిక పారిశ్రామికవేత్తకు ప్రత్యేక గుర్తింపును ఇచ్చారు. ఆయన ఏబీఐటీ చెన్నైలో ఎలక్ట్రికల్స్ అండ్ ఎలక్ట్రానిక్స్‌లో పట్టభద్రుడయ్యారు. సౌర శక్తి రంగంలో పది సంవత్సరాల అనుభవాన్ని సంపాదించారు. ఎన్ఐఈఎస్‌బీయూడీ (ది నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ ఆంట్రప్రనర్‌షిప్ అండ్ స్మాల్ బిజినెస్ డెవలప్‌మెంట్) లో ఈడీపీ (ఆంట్రప్రనర్‌షిప్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్) కోర్సును చదువుకుని మరీ తన సొంత సౌర శక్తి ప్రధాన వ్యాపారాన్ని మొదలుపెట్టారు.

దేశ ఈశాన్య ప్రాంతానికి చెందిన 16 మంది మార్గదర్శక ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను సమాదరించడం ఈ కార్యక్రమంలో ముఖ్య ఆకర్షణగా నిలిచింది. ఈ 16 మందిలోనూ ఆరుగురు మహిళా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు కూడా ఉన్నారు. మల్లీ వారిలో అసోం లోని ధుబ్రి జిల్లాకు చెందిన శ్రీమతి సమిత ఎం. మారక్, ఉడల్‌గురీ జిల్లాకు చెందిన శ్రీమతి మందిర బగ్‌లారీల గురించి చెప్పుకోవాలి. వీరు పెద్ద సవాళ్లను దీటుగా ఎదురొడ్డి తమ ధీరత్వాన్ని చాటుకొని సఫలమయ్యారు. వారి గాథలు గణనీయ మార్పులకు కారణమయ్యే నైపుణ్యాభివృద్ధికున్న శక్తినీ, ఔత్సాహిక పారిశ్రామికత్వ స్ఫూర్తినీ ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాలు, ప్రయోజనాలకు అంతగా నోచుకోని ప్రాంతాల్లోని మహిళల ఔత్సాహిక పారిశ్రామికత్వ స్ఫూర్తినీ చాటిచెబుతున్నాయి.

రాజ్యాంగాన్ని సన్మానించడం

భారత రాజ్యాంగ నుదీర్ఘ వారసత్వం మన దేశంలో ప్రజాస్వామిక సంప్రదాయాలకు వెన్నెముకగా ఉంటూ సమానత్వాన్ని, న్యాయాన్ని, అవకాశాలను పదిలంగా ఉంచుతోందని కూడా మంత్రి అన్నారు.

ఈ కార్యక్రమంలో నైపుణ్యాభివృద్ధి, ఔత్సాహిక పారిశ్రామికత్వ మంత్రిత్వ శాఖ (ఎంఎస్‌డీఈ) సంయుక్త కార్యదర్శి హీనా ఉస్మాన్ సహా ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అంతక్రితం అంటే శనివారం, 100 మంది ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పీఎం మ్యూజియాన్ని కూడా సందర్శించారు.

ఈ ఉత్సవం మన దేశానికి ఒక గర్వకారణమైన సందర్భంగా చెప్పాలి. ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలతోపాటు దేశంలోని నైపుణ్యం కల కార్మికుల ఘనతలను ఈ కార్యక్రమం కళ్లకు కట్టింది. అలాగే ఔత్సాహిక పారిశ్రామికత్వం అన్ని వర్గాలనూ వెంట తీసుకు ముందుకు సాగుతూ ఒక ఉజ్జ్వల భవితపై ఆశలను రేకెత్తించింది.

ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తోన్న కాంగ్రెస్

-పద్మ అవార్డుల విషయంలోనూ కాంగ్రెస్ నాయకులు రాజకీయం

-రాజ్యాంగ పుస్తకాన్ని చేతిలో పట్టుకుని, రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామనడం హాస్యాస్పదం

-తమిళనాడు రాష్ట్ర కో-ఇంఛార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి

హైదరాబాద్ జనవరి 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్); ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా కాంగ్రెస్ పార్టీయే వ్యవహరిస్తోందని తమిళనాడు రాష్ట్ర కో-ఇంఛార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి విమర్శించారు.గత రెండుమూడు రోజులుగా కేంద్ర ప్రభుత్వం-రాష్ట్ర ప్రభుత్వం సంబంధాలు, ఫెడరల్ స్ఫూర్తి అనే విషయాలపై కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు వాగ్వాదాలు చేస్తున్నారని దుయ్యబట్టారు..సోమవారం బిజెపి రాష్ట్ర కార్యాలయం లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ సబ్ కా ప్రయాస్.. సబ్ కా వికాస్ నినాదంతో ఆత్మనిర్భర్ భారత్ వైపు అడుగులు వేస్తూ వికసిత్ భారత్ టార్గెట్ గా ప్రధాని నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో గత పదిన్నర సంవత్సరాలుగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారన్నారు.పేదరిక నిర్మూలన కోసం చర్యలు, రైతుల సంక్షేమం, యువత, మహిళల సంక్షేమం కోసం ప్రాధాన్యతనిస్తూ మోదీ ప్రభుత్వం పాలన అందిస్తున్నదన్నారు.గతంలో కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ గారిని అనేక రకాలుగా అవమానించి, రాజ్యాంగాన్ని అవమానపర్చిందన్నారు. అంబేద్కర్ ను ఎన్నికల్లో ఓడించిందని,సంవిధాన్ బచావో యాత్ర పేరుతో రాజకీయ క్రీడకు తెరలేపి, సమాజంలో అనేక బేధాభిప్రాయాలు సృష్టించేలా ఓటుబ్యాంకు రాజకీయాలకు శ్రీకారం చుట్టిందని విమర్శించారు.పీఎంఏవైకింద దేశ వ్యాప్తంగా దాదాపు 4 కోట్లకు పైగా ఇండ్లను నిర్మించి ఇచ్చి గృహనిర్మాణానికి ప్రాధాన్యమిచ్చిన ఘనత నరేంద్ర మోదీ ప్రభుత్వానిదే నన్నారు.అనేక కేంద్ర ప్రభుత్వ పథకాలను తమ రాష్ట్ర ప్రభుత్వ స్కీములుగా ఫొటోలు పెట్టుకుని అనేక ఉల్లంఘనలకు పాల్పడుతున్నాయి. తమిళనాడు, కర్నాటకలో కూడా అనేకసార్లు ఇలాగే వ్యవహరించారనిగృహ నిర్మాణాలకు కేంద్ర ప్రభుత్వం పెద్దఎత్తున నిధులిస్తుంటే.. దుమ్మెత్తిపోసే కార్యక్రమాన్ని రాష్ట్రంలో ముఖ్యమంత్రి, మంత్రులు చేస్తున్నారన్నారు.కేంద్ర ప్రభుత్వం గృహ నిర్మాణాల కోసం నిధులిస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో ప్రధానమంత్రి సడక్ యోజన, గరీబ్ కళ్యాణ్ అన్నా యోజన వంటి పథకాలకు లక్షల కోట్ల నిధులు కేటాయిస్తోంది. దేశంలో పేదప్రజలందరికీ ఉచితంగా బియ్యం కేంద్రమే ఇస్తోందణి తెలిపారు.రాజ్యాంగబద్ధంగా ప్రధానమంత్రికి గౌరవం ఇవ్వాలి. కాని కేంద్రమిచ్చే నిధులను రాష్ట్ర ప్రభుత్వం తమ ఖాతాలో వేసుకోవడం సబబు కాదు. కేంద్ర పథకాల అమలులో ప్రధానమంత్రి ఫొటో కూడా పెట్టకుండా ప్రజలను మభ్యపెడుతున్నారని దుయ్యబట్టారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా వాగ్దానభంగం చేసి వ్యతిరేకత మూటగట్టుకుందన్నారు..రైతులను, యువకులను, మహిళలను.. ఇలా అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి కేంద్ర ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు.చివరికి పద్మ అవార్డుల విషయంలోనూ కాంగ్రెస్ నాయకులు రాజకీయం చేస్తున్నారు. తెలంగాణ అమరవీరుల అంశం, ఉద్యమ నేపథ్యాన్ని పద్మ అవార్డులకు అంటగడుతున్నారు. ప్రజల దృష్టి మరల్చే ప్రయత్నం చేస్తున్నారు.నియమనిబంధనలకు అనుగుణంగా డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి , మందకృష్ణ మాదిగ వంటి వారికి కేంద్ర ప్రభుత్వం అవార్డులు ప్రదానం చేసింది.ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా కాంగ్రెస్ పార్టీయే వ్యవహరిస్తోంది.కేంద్ర ప్రభుత్వం-రాష్ట్ర ప్రభుత్వ సంబంధాల నిర్వహణపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ గారికి కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పాల్సిన అవసరం లేదు.కర్నాటకలో సిద్దరామయ్య ప్రభుత్వంలో వాల్మీకి స్కామ్‌లో రూ.90 కోట్ల అవినీతి జరిగింది. కుంభకోణం విషయంలో ఓ మంత్రి రాజీనామా చేశారు.అన్నింట్లో స్కాములతో టక్కుటమార విద్యలతో ప్రజలను మోసం చేస్తోంది.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంబంధాలు తప్పకుండా రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ఉంటాయి. కాంగ్రెస్ పార్టీ సర్టిఫికెట్ అవసరం లేదు. రాజ్యాంగానికి విరుద్ధంగా ఎమర్జెన్సీ విధించి, అనేకమంది జైలులో పెట్టింది నాటి కాంగ్రెస్ ప్రభుత్వం. ఇది ప్రజలందరికీ తెల్సు.అంబేద్కర్ ప్రసాదించిన రాజ్యాంగ పుస్తకాన్ని చేతిలో పట్టుకుని, రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని మాటలు చెప్పడం కాదు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పరిపాలన చేతగాక ప్రజా పరిపాలన పేరుతో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి, కేంద్ర ప్రభుత్వంపై నిందలు వేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. రాష్ట్ర ప్రజలు ఇలాంటి పోకడలను క్షమించరు.6 గ్యారంటీలు, 66 హామీలు, 400కి పైగా వాగ్దానాలు చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేసారు.

రేపు నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ కరీంనగర్ రాక

-ఎస్సెస్సీ విద్యార్థులకు సాలారే మిల్లత్ ఆల్ ఇన్ వన్ గైడ్స్ ఉచితంగా పంపిణీ

హైదరాబాద్, జనవరి 27: ఈనెల 29న బుధవారం హైదరాబాద్ నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ కరీంనగర్ పట్టణంలో పర్యటించనున్నట్లు ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని షాసాహబ్ మొహాల్ల, ఆమెర్ నగర్ లోని ఎంఐఎం ఆఫీస్ దారుసలామ్ లో, కరీంనగర్ పట్టణంతోపాటు, జిల్లాలోని ప్రభుత్వ ఉర్దూ మీడియం హైస్కూల్లలో ఎస్సెస్సీ చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు సాలారే మిల్లత్ ఆల్ ఇన్ వన్ గైడ్స్ ఉచితంగా పంపిణీ చేసే కార్యక్రమానికి ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని ఉర్దూ మీడియం స్కూళ్లలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు, సాలారే మిల్లత్ ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచితంగా పంపిణీ చేసే ఈ ఆల్ ఇన్ వన్ గైడ్స్ ను, మోడల్ క్వశ్చన్ పేపర్లను స్వీకరి ంచేందుకు పెద్ద ఎత్తున తరలిరా వాలని, కరీంనగర్ పట్టణంతోపాటు జిల్లాలోని ఎంఐఎం నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గులాం అహ్మద్ హుస్సేన్ కోరారు.

రియల్ మీ ప్రపంచంలో మొదటి కోల్డ్ సెన్సిటివ్- రంగులు మార్చే ఫోన్ అయిన రియల్ మీ 14 ప్రో సిరీస్ మార్కెట్లోకి



హైదరాబాద్, జనవరి 27:రియల్ మీ అనేది భారత యువతలో ఒక పేరుగాంచిన స్మార్ట్ఫోన్ బ్రాండ్. అది ఈరోజు వారి స్మార్ట్ఫోన్ ఏ ఐ ఓ టి పోర్ట్ఫోలియో ని ఎక్కడా చూడని ఉత్పత్తులలో ప్రవేశపెట్టింది. అత్యంత మెరుగైన రియల్ మీ 14 ప్రో సిరీస్ 5 జి మరియు రియల్ మీ బడ్స్ వైర్ లెస్ 5 ని అందిస్తుంది. రియల్ మీ 14 సిరీస్ 5 జి లో రియల్ మీ 14 ప్రో 5 జి మరియు రియల్ మీ 14 ప్రో + 5 జి అనే రెండు రకాలు అందుబాటులో ఉన్నాయి. రెండు ఫోన్‌లు ప్రఖ్యాత డానిష్ డిజైన్ స్టూడియో, వాలూర్ డిజైనర్‌ల సహకారంతో చాలా సూక్ష్మంగా రూపొందించబడ్డాయి, ఇది ప్రపంచంలోని మొట్టమొదటి చల్లని-సెన్సిటివ్ రంగు-మారుతున్న స్మార్ట్‌ఫోన్‌ల ప్రారంభానికి గుర్తుగా ఉంది.ఎలాంటి ఇబ్బంది లేని వినియోగదారుని అనుభవాన్ని అందిస్తూ మెరుగైన బ్రాండ్ రేంజ్ ని అత్యధిక నాణ్యత ఉన్న ఆడియో పరికరాలకు అందిస్తుంది. మేము ఈ వినూతమైన స్మార్ట్ఫోన్ లతో పాటు రియల్ మీ బడ్స్ వైర్లెస్ 5 ఏ ఎన్ సి ని కూడా పరిచయం చేస్తున్నాము. అది మెరుగైన శబ్ద నాణ్యతా తో పాటు ఎక్కడా చూడని వినియోగదారుని అనుభవాన్ని కూడా అందిస్తుంది" అని లాంచ్ గురించి మాట్లాడుతూ రియల్ మీ వ్యాఖ్యాత అన్నారు. అది 22,999 రూపాయలకు 8జిబి+128జిబి మరియు 24,999 రూపాయలకు 8జిబి+256/జజి అనే రెండు స్టోరేజ్ రకాలలో కూడా అందుబాటులో ఉంటుంది మరియు అది మెరుగైన మరియు అది వినియోగదారులకు విభాగం లో మొదటి ఫోన్ అనుభవాన్ని కూడా అందిస్తుంది.

కొత్త సెబీ చీఫ్ కోసం దరఖాస్తులు ఆహ్వానించిన కేంద్రం..!

న్యూఢిల్లీ, జనవరి 27: దేశీయ స్టాక్ మార్కెట్‌ల నియంత్రణ సంస్థ 'సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా' చైర్‌పర్సన్ నియామకానికి కేంద్ర ప్రభుత్వం సోమవారం చర్యలు చేపట్టింది. ప్రస్తుత సెబీ చైర్‌పర్సన్ మాధాబీ పురి బుచ్ పదవీ కాలం ఫిబ్రవరి 28తో ముగియనున్నది. ఆమె పదవీ కాలానికి నెల రోజుల ముందే కేంద్రం కొత్త సెబీ చైర్‌పర్సన్ నియామకానికి అప్లికేషన్లను ఆహ్వానించడం గమనార్హం. మాధాబీ పురి బుచ్ పరస్పర ప్రయోజనాల వివాదంలో చిక్కుకున్నారు.

సెబీ చైర్‌పర్సన్ పదవి కోసం ఆసక్తి గల వారు వచ్చేనెల 17 లోగా దరఖాస్తు చేసుకోవాలని కేంద్ర ఆర్థికశాఖ జారీ చేసిన వాణిజ్య ప్రకటనలో తెలిపింది. 50 ఏండ్ల పై బడిన వారు 25 ఏండ్ల వృత్తి నైపుణ్యం గల వారు ఈ పోస్టుకు అర్హులని పేర్కొంది. స్టాక్ మార్కెట్లలో తలెత్తే సమస్యలను పరిష్కరించగల సామర్థ్యం కలిగి ఉండాలని వెల్లడించింది. న్యాయ, ఫైనాన్స్, ఆర్థిక, అకౌంటెన్సీలో ప్రత్యేక పరిజ్ఞానం కలిగి ఉండాలని పేర్కొంది. సెబీ చైర్‌పర్సన్ పదవికి ఇబ్బంది కలిగించేలా ఆర్థిక, ఇతర ప్రయోజనాలు పొందుతూ ఉండ కూడదని కేంద్రం తెలిపింది.

ఈ పదవికి ఎంపికైన వారు ఐదేండ్లు లేదా వారికి 65 ఏండ్ల వయస్సు వచ్చే వరకూ కొనసాగుతారని వివరించింది. అయితే, 2022లో సెబీ చైర్‌పర్సన్‌గా నియమితులైన మాధాబీ బుచ్ పురి పదవీ కాలం మూడేండ్లకే ముగిసిపోతున్నది. అదానీ గ్రూప్‌తో ఆమెకు సంబంధం ఉయూఎస్ షార్ట్ సెల్లర్ హిండెన్ బర్గ్ రీసెర్చ్ గతేడాది ఆరోపణలు గుప్పించింది. హిండెన్‌బర్గ్ ఆరోపణల నేపథ్యంలో సెబీ చైర్‌పర్సన్‌గా రాజీనామా చేయాలని మాధాబీ బుచ్ పురిని కాంగ్రెస్ పార్టీ పదేపదే డిమాండ్ చేసింది. ఇక ఆమె వ్యవహారశైలికి వ్యతిరేకంగా గతేడాది సెబీ ఉద్యోగులు ఆందోళన బాట పట్టారు.

శ్రీరామకృష్ణ సేవా మందిర్ లో సౌర విద్యుత్ శక్తి ప్రారంభం

-క్రెడాయి వరంగల్ వారి ఆర్థిక సౌజన్యానికి అభినందనలు

-ముఖ్య అతిథి నాయిని నీలిమా రెడ్డి


Sri Ramakrishna Seva Samithi
10 KV SOL